ప్రజాశక్తి

ఆదివారం 4 డిసెంబర్ 2022

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

శత్రు దుర్భేద్యం.. తూర్పునౌకాదళం

◆ 50 యుద్ధ నౌకలు, 65 ఎయిర్‌క్రాఫ్ట్‌లు, 4 సబ్‌మెరైన్లు ◆ నే(వీ)డేకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

నింగి, నేల, నీరు.. ఎక్కడైనా శత్రుమూకలను మట్టుపెట్టగలిగే వ్యూహాత్మక లక్ష్యాలతో తూర్పు నౌకాదళం ముందుకు సాగుతోంది. ప్రతి ఏటా డిసెంబరు 4న నేవీ డే జరుపుకోవడం ఆనవాయితీ కాగా దేశంలోని నౌకాదళాల్లో అత్యంత వ్యూహాత్మకమైన తూర్పు నౌకాదళం (విశాఖ) నేవీ డే వేడుకకు ప్రధాన వేదిక కావడం గర్వించదగ్గ విషయం. గడచిన రెండేళ్లు నేవీ డేను కోవిడ్ కారణంగా నిర్వహించలేదు. దీంతో అత్యధిక మంది ప్రజలు నేవీ డే ఉత్సవాలను తిలకించేందుకు ఆదివారం సాయంత్రం సాగరతీరంలో బారులు తీరనున్నారు. విశాఖ సాగర తీరంలో యుద్ధవాతావరణం అలముకోనుంది. ఈ నెల 2న రిహార్సల్స్‌ను ఇదే స్థాయిలో నావికాదళం నిర్వహించగా అధిక సంఖ్యలో జనం హాజరయ్యారు. తన సారథ్యంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్), ఆ తర్వాత ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ (పిఎఫ్ఆర్), మిలాన్ - 2022 నిర్వహించి 39 దేశాలతో స్నేహపూర్వక వాతావరణాన్ని తూర్పు నౌకాదళం నిర్మించుకుంది. 2021లో పిఎఫ్ఆర్, 2022లో మిలాన్ నిర్వహణ ఈస్టర్న్ నేవల్ కమాండ్‌లో ఘనంగా జరిగాయి.



రిహార్సల్స్‌లో దూసుకుపోతున్న నేవీ నౌకలు

ప్రధానమైన వేడుక విశాఖ నౌకాదళంలోనే..

చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ (సిఎన్‌సి) పాల్గొనే వేడుక దేశంలోని ఏ కమాండ్‌లో జరిగితే అదే ప్రధానమైన నేవీ డేగా పరిగణించడం ఆనవాయితీ. దేశ రక్షణ కవచాలైన త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్).. ఇలా ప్రతి దళం ఏటా ఈ వేడుక నిర్వహించుకుంటోంది. నావికా దళాలకు తూర్పు మనకు ఉన్నట్లుగానే వెస్ట్ (ముంబయి), సౌత్ (కొచ్చి), అండమాన్ నేవల్ కమాండ్స్ ఉన్నాయి. నేవీ డే అన్నిచోట్లా జరిగినా ప్రధాన వేడుకకు వేదిక విశాఖే. ఈ ఆదివారం విశాఖలో ఇండియన్ నేవీ డే నిర్వహణకు భారీగా తూర్పునౌకాదళం, విశాఖ జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. నావికాదళ విన్యాసాలు వీక్షకులను ఆదివారం సాయంత్రం అబ్బురపరచనున్నాయి. పటిష్టమైన బందోబస్తుతో ఘనంగా ఈ వేడుకను నౌకాదళం నిర్వహించనుంది. ఈ వేడుక సందర్భంగా శనివారం తూర్పునౌకాదళంలోని

మిగతా 2లో..



సదస్సులో మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు, వేదికపై పురేంద్ర ప్రసాద్ తదితరులు

యువతను మోసగించిన బిజెపి

కానరాని ఉద్యోగాల కల్పన

'నిరుద్యోగం - ప్రభుత్వ విధానాలు - కర్తవ్యాలు' సదస్సులో వక్తలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : తాము అధికారంలోకి వస్తే కోట్లాది ఉద్యోగాలు కల్పిస్తామన్న బిజెపి గద్దెనెక్కాక ఆ హామీని నెరవేర్చకుండా యువతను మోసగించిందని పలువురు వక్తలు విమర్శించారు. శనివారం విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సిఐటియు రాష్ట్ర మహాసభల సందర్భంగా సిఐటియు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంయుక్తాధ్వర్యంలో 'నిరుద్యోగం - ప్రభుత్వ విధానాలు - కర్తవ్యాలు' అన్న అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. కామ్రేడ్ నండూరి ప్రసాదరావు స్మారకోపన్యాసం పేరిట ఈ కార్యక్రమం సాగింది. ముఖ్య వక్తగా హాజరైన ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ పురేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ బిజెపి హయాంలో నేడు దేశ వ్యాప్తంగా ఉపాధి కరువైందని, ఉన్న ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయిందని అన్నారు. పేదలు మరింత పేదలుగా, సంపన్నులు మరింత సంపన్నులుగా మారుతున్నారన్నారు. ప్రభుత్వ రంగాన్ని కేంద్రం ప్రయివేటుపరం చేస్తోందన్నారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉద్యోగాలన్నింటినీ కాంట్రాక్టుపరం చేసి తక్కువ జీతంతో ఎక్కువ పని చేయించుకుంటూ

మిగతా 2లో..

మద్యం మత్తులో యువకుడి దారుణహత్య

▶ వార్త 3లో..

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుంటాం

▶ వార్త 8లో..

ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

▶ వార్తలు లోపల పేజీల్లో..



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అజశర్మ

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో లోపాలు సరిచేయాలి

ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ముసాయిదా ఓటర్ల జాబితాలో లోపాలను సరిచేయాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్టరల్ ఆఫీసర్‌కు పలు ఆధారాలతో లేఖ రాశారు. శనివారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అందుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. నవంబర్ 23న విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరకరమైన అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయన్నారు. అర్హత లేకపోయినా

మిగతా 2లో..

ఎన్ఎఓబి నిర్వాసితుల్లో నిరాశ

◆ జీవనోపాధికి దక్కని భరోసా
◆ జెట్టీపై మాటతప్పిన ప్రభుత్వాలు
◆ కొనసాగుతున్న పోరాటం

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

రాంబిల్లి మండలంలోని నేవల్ ఆల్టర్‌నేటివ్ ఆపరేషన్ బేస్ (ఎన్ఎఓబి) నిర్వాసితుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస సానుభూతి చూపడంలేదు. నిర్వాసితులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి చూపించి ఆదుకోవాలన్న ఆలోచన ఏకోశానా కనిపించడం లేదు. ప్రాజెక్టుల భూసేకరణ, నిర్మాణాల్లో బతుకుదెరువు కోల్పోయిన నిర్వాసితులకు జీవనోపాధి కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పునరావాస చట్టంలో పేర్కొన్నప్పటికీ, ప్రభుత్వాలకు పట్టడం లేదు. తక్కువ ఖర్చుతో నిర్వాసితులను బయటకు నెట్టేయాలని చూస్తున్నాయి తప్ప, వృత్తిపోయిన నిర్వాసిత మత్స్యకారులు, ఇతర వృత్తిదారులు ఎలా బతుకుతారన్న దయ ప్రభుత్వాలకు కరువైంది. చేపల వేటకు వెళ్లనీయకుండా అకస్మాత్తుగా ఎన్ఎఓబి గేట్లును మంూసేయండంతో నిర్వాసిత మత్స్యకారులు, వృత్తిదారులు అక్టోబర్ 31 నుంచి గేట్లు తెరవాలని రాంబిల్లి మండలంలోని వాడనర్సాపురం వద్దనున్న ఎన్ఎఓబి సమీపాన ఆందోళనకు దిగారు. నిర్వాసితులు చేస్తున్న డిమాండ్లలో ఏవీ కొత్తవి కావు. గతంలో వివిధ సందర్భాల్లో కలెక్టర్, ఇతర అధికారులు, నేవీ అధికారుల మధ్య జరిగిన చర్చల సమయంలో లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలనే నేడు అమలుచేయాలని వారు కోరుతున్నారు.

ఎన్ఎఓబి నిర్వాసితుల సమస్యలను యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజుతో కలిసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినప్పుడు సమస్యలు పరిష్కారానికి ఐఎఎస్ హోదా కలిగిన ప్రత్యేక అధికారిని నియమిస్తామని హామీ ఇచ్చినట్లు అనకాపల్లి జిల్లాకు చెందిన రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పలుసార్లు

మిగతా 2లో..



ఎన్ఎఓబి గేటు వద్ద ఆందోళన కొనసాగిస్తున్న నిర్వాసితులు

మొదటి పేజీ తరువాయి..

శత్రు దుర్భేద్యం.. తూర్పునౌకాదళం

జలాశ్వ నౌకపై ఈస్టర్న్ నేవల్ కమాండ్ చీఫ్ బిశ్వజిత్ దాస్ గుప్తా మాట్లాడుతూ మనకు అత్యంత బలీయమైన శక్తిసామర్థ్యాలు ఉన్నాయని తెలిపారు. చిన్నా, పెద్దా యుద్ధనౌకలు అన్నీ కలిపి 50, యుద్ధవిమానాలు 65, జలాంతర్గాములు 4 (అరిహంత్ వంటి శక్తివంతమైన సబ్‌మెరైన్) కూడా ఉందని వెల్లడించారు. ఐఎన్ఎస్ విక్రాంత్ కొచ్చిలో ప్రస్తుతం ఉందని, త్వరలో తూర్పునౌకాదళానికి రానుందని తెలిపారు. తూర్పునౌకాదళం అనేక సవాళ్లను అధిగమిస్తూ శత్రు దుర్భేధ్యమైన రక్షణ దళంగా విస్తరిస్తూ వస్తోంది. యుద్ధ నౌకలు 40లో 38 మన దేశంలో స్వయం శక్తితో నిర్మించడం విశేషం. దేశంలోని ఇతర షిప్‌యార్డుల్లో మరో 15 నౌకలు తయారీకి ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

ఎంఎస్ఎంఇల విస్తరణ

తూర్పునౌకాదళం విస్తరణలో భాగంగా వివిధ రకాల పరికరాల తయారీలో ఎంఎస్ఎంఇల పాత్ర ఏటా పెరుగుతోంది. దీని వల్ల వేల సంఖ్యలో ఉపాధి లభిస్తోంది. 80 ఎంఎస్ఎంఇలు నేవీ పరికరాల ఉత్పత్తిలో ఏటా రూ.120 కోట్ల పనులను నిర్వహిస్తున్నాయి. ఐఎన్ఎస్ కళింగ, ఎన్ఎడి, ఐఎన్ఎస్ డేగా వంటి చోట్ల పనుల్లో ఎంఎస్ఎంఇలు నిమగ్నమవుతున్నాయి. ఇందుకుగానూ ఏటా రక్షణ అవసరాల సెమినార్లు, వర్క్‌షాప్‌ల నిర్వహణ పెద్ద ఎత్తున సాగుతోంది.

ఎన్ఎడి నిర్వాసితుల్లో నిరాశ

తెలిపారు. నిర్వాసిత ప్రతినిధులతో ప్రత్యేకాధికారులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే నవంబరు 30న నిర్వహించిన సమావేశంతో కొన్ని సమస్యలైనా పరిష్కారమవుతాయనుకున్న ఆశ నిర్వాసితులకు లేకుండా పోయింది. జెట్టీ నిర్మిస్తామని ఇంతకాలం చెప్పుకుంటూ వచ్చిన అధికారులు, ఇప్పుడు సాధ్యంకాదని తెగేసి చెప్పారు. చేపల వేటకు గేట్లు కూడా తెరవడం కుదరదని ఖరాకండిగా చెప్పేశారు. జెట్టీ నిర్మించే వరకూ శారద, వరహా నదుల్లో చేపల వేటకు అనుమతించాలని, లేదంటే కొత్తపట్నం, వాడనర్సాపురం, బంగారమ్మపాలెంను తరలించే వరకు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ నెలకు రూ.18 వేలు చొప్పున జీవనభృతి కింద చెల్లించాలని మత్స్యకారులు కోరారు. చేపల వేటకు వెళ్లిన వారికి రెండు, మూడు నెలల పాటు నెలకు రూ.రూ.11,500 చొప్పున ఒఎన్‌జిసి ప్యాకేజీ ఇస్తామన్న అధికారుల ప్రతిపాదనకు మత్స్యకారులు అంగీకరించలేదు. ఒకవైపు సముద్రం, మరోవైపు చెరువు, ఇంకోవైపు నేవీ గోడ మధ్యలోవున్న మత్స్యకారులు, వృత్తిదారులు ఎలా బతకాలన్న ప్రశ్నకు అధికారులు వద్ద సమాధానంలేదు. పది లక్షల విలువైన బోటుకు సగం పరిహారం ఇస్తామని చెప్పడంతో ఆర్థికంగా నష్టపోతామని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్వాసిత కాలనీలో మౌలిక సదుపాయాలు, మేజర్ కుమారులకు రెండు సెంట్లు స్థలం, గంపల ప్యాకేజీ కింద రూ.25 వేలు, మిగిలిన పెండింగ్ ప్యాకేజీలు ఇస్తామని అధికారులు చెప్పినప్పటికీ కార్యరూపందాల్చేసరికి ఎన్నేళ్లుపడుతుందోనన్న ఆందోళన కాలనీ వాసుల్లో వ్యక్తమవుతోంది. జెట్టీ నిర్మించి, గ్రామాలు తరలించే వరకూ రూ.18 వేలు చొప్పున జీవనభృతి చెల్లించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రాకపోతే నిర్వాసిత మత్స్యకారుల పోరాటం మరింత విస్తరించనుంది. నిర్వాసితుల తరపున మాట్లాడాల్సిన ఎమ్మెల్యే రమణమూర్తిరాజు ఆ పని చేయడం లేదు. న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న వారి శిబిరాన్ని ఎత్తివేయాలని చెప్పి, నిర్వాసితులను అసంతృప్తికి గురిచేస్తున్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో లోపాలు సరిచేయాలి

అనేకమంది పేర్లు ఈ జాబితాలో ఉన్నాయని తెలిపారు. మూడో తరగతి, ఐదో తరగతి, టెన్త్, ఇంటర్, డిప్లొమో చదివిన వారు, ఆఖరికి నిరక్షరాస్యుల పేర్లు కూడా అందులో ఉన్నాయన్నారు. ఏ బూత్‌లో, ఏ సీరియల్ నెంబర్‌లో అనర్హుల పేర్లు నమోదయ్యాయో వివరించారు. ఒక్క విశాఖ జిల్లాలోనే 2163 మంది ఇటువంటి తప్పుడు పేర్లు ఉన్న జాబితాను ఎలక్టరల్ ఆఫీసర్‌కు పంపించామన్నారు. అనేక మంది పేర్లను రెండు, అంతకంటే ఎక్కువ సార్లు జాబితాలో పొందుపరిచారన్నారు. బూత్ నెంబర్ 220లో హారిక వెన్నెల అనే వ్యక్తి పేరు వరుస సంఖ్య 125, 126, 127లలో నమోదు కావడం విడ్డూరంగా ఉందన్నారు. అది కూడా చదువు ఇంటర్మీడియట్ అని చూపారన్నారు. ఇటువంటి పేర్లు అనేకం జాబితాలో పలుమార్లు ఉన్నాయని చెప్పారు. విశాఖ జిల్లాకు సంబంధించి ఇటువంటి తప్పుడు పేర్ల జాబితా 8486తో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. దీన్ని బట్టి లోపాల తీవ్రత ఏ స్థాయిలో ఉందో తెలుస్తోందన్నారు. డిగ్రీ పూర్తి చేసిన సంవత్సరాన్ని ఓటర్ల జాబితాలో చూపలేదన్నారు. 2019 అక్టోబర్ 31 తరువాత డిగ్రీ పూర్తి చేసిన అనేక మంది పేర్లు జాబితాలో పొందుపరిచారని, ఇది పూర్తిగా విరుద్ధమని అన్నారు. ఇటువంటి వారంతా అనర్హులన్నారు. ఇదే సందర్భంలో భౌతికంగానూ, ఆన్‌లైన్ ద్వారానూ ఫార్మ్ 18 ద్వారా అప్లికేషన్లు ఇచ్చిన అనేక మంది పేర్లు ఓటర్ల జాబితాలో నమోదు కాలేదన్నారు. ఇటువంటి అనేక అవకతవకల ఓటర్ల జాబితా తయారీ జరగడానికి ప్రధాన కారణం గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థను రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ దుర్వినియోగపరచడమేనన్నారు. సిబ్బందికి వ్యక్తిగత లక్ష్యాలు నిర్దేశించి ఉద్దేశపూర్వకంగానే రాజకీయ ప్రయోజనాల కోసం అనర్హులను కూడా ఓటర్లుగా నమోదు చేయడం జరిగిందని ఆరోపించారు. కొన్నిచోట్ల అధికార పార్టీ నాయకుల ఒత్తిడి వల్ల అసిస్టెంట్ ఎలక్టరల్ అధికారులు కూడా ఇందులో భాగస్వాములు అయ్యారన్నారు. అందువల్ల దీనిపై సమగ్ర విచారణ జరిపి, ఈ అవకతవకలను సరిచేసే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. అలాగే సీనియర్ ఐఎఎస్ అధికారి పర్యవేక్షణలో ప్రతి జిల్లాలో ఈ జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవకతవకలను సరి చేసే చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో వేదిక కోశాధికారి బిబి.గణేష్ పాల్గొన్నారు.

యువతను మోసగించిన బిజెపి

ఉద్యోగ భద్రత లేని సమాజాన్ని తీసుకొస్తున్నాయన్నారు. ఈ విధానాలు దేశంలో ఉండే యువతకు ఎంతో ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. సిఐటియు నిరుద్యోగంపై పోరాటం చేస్తోందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ 32 మంది బలిదానాలతో ఏర్పడిందని, దానిని కాపాడుకునేందుకు ఎటువంటి పోరాటాలకైనా యువతతో కలిసి ముందుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మోడీ ప్రభుత్వం గతంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి యువతను మోసగించిందన్నారు. కొరియాకు చెందిన పోస్కో కంపెనీకి స్టీల్‌ప్లాంట్‌ను కట్టబెడితే కొత్త ఉద్యోగాల సంగతి పక్కనపెడితే ఉన్న ఉద్యోగాలు పోతాయని అన్నారు. డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము, కె.ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఐక్య పోరాటాలతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్పొరేటీకరణ విధానాలను ఎదుర్కోగలమన్నారు. సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎం.శ్రీనివాస్, ఆర్‌కెఎస్‌వి.కుమార్, పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె.రమాప్రభ, అల్లూరి విజ్ఞాన కేంద్రం కోశాధికారి పద్మనాభరాజు, ఎస్ఎఫ్ఐ విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.కుసుమ, ఎల్‌జె.నాయుడు, డివైఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు యుఎస్ఎన్.రాజు, సంతోష్, అధిక సంఖ్యలో యువతీ యువకులు పాల్గొన్నారు.

రాజకీయ ఊహాగానాలు..!

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ప్రధాన రాజకీయ పార్టీల్లో ఊహాగానాలు రెక్కలు తెగిన గాలిపటాల్లా ఆకాశంలో ఎగిరిపోతుంటాయి. విశాఖ జిల్లాలో ప్రధాన పార్టీల వ్యవహారం ఇలాగే నడుస్తోంది. పార్టీల్లోకి చేరికలు, కూడికలు, తీసివేతలు మరింత ఎక్కువయ్యాయి. 2024 ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఇవి మరింత బాహాటంగా జడలు విదుల్చుతాయనడంలో ఎలాంటి సందేహమూ లేదు. అసలు ముందస్తు ఎన్నికలే వచ్చేస్తున్నాయన్న ప్రచారాన్ని ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం.. నిన్న మొన్నటివరకూ ఆ పార్టీ నాయకులు ఊదరగొడుతూ హల్‌చల్ చేశారు. అంత అవసరం ఏమీ లేదని, క్రమబద్ధంగానే ఎన్నికల ప్రక్రియ సాగుతుందంటూ అధికార వైసిపి నుంచి వినిపించింది. అదే ఖాయం అన్నది క్రమంగా రూఢీ అవుతోంది. అయితే ఇక్కడ ప్రధానమైన విషయం గనక చూస్తే... ఈ ఊహాగానాల పరంపరలో ప్రజా సమస్యలన్నీ గాలిలో దీపంలా అయిపోవడం. అధికారంలో ఉండి పరిష్కరించాల్సిన వైసిపి వీటి జోలికెళ్లకుండా సంక్షేమ పథకాల అమలు, గడపగడపకూ కార్యక్రమాలను ముందుకు సాగదీయడం. ప్రధాన ప్రతిపక్షాలు ప్రజా సమస్యలు పరిష్కరించలేని అధికార పార్టీకి ప్రజలు ఏ క్షణాన్నయినా ఎన్నికలొచ్చినా బుద్ధిచెప్పక మానరని, తదుపరి మనదే అధికారం అన్న చందాన లెక్కల్లో తేలిపోవడం రివాజుగా మారిపోయింది. తాజాగా తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు వైసిపిలోకి రానున్నారన్న ప్రచారం కాసింత ఆ పార్టీని దిగాలుకు గురిచేయగా, వైసిపి శ్రేణుల్లో కొంత ఉత్సాహం నింపినట్టయింది. విశాఖ నగరంలో నాలుగు సీట్లూ గెలవడానికి కీలకపాత్ర పోషించిన వారిలో 2019లో గంటా కూడా ఒకరు కావడమే ప్రధాన కారణం. పైగా ఈ దఫా గనక వైసిపిలోకి వస్తే నగరమంతా ఆయనకు తమ అధినేత వైఎస్ జగన్ అప్పజెప్పే వ్యూహం రచిస్తారన్న ఊహాగానాలు, తద్వారా గతంలో కోల్పోయిన సీట్లూ తిరిగి పొందవచ్చన్న అంచనాల్లో తేలియాడుతున్నారు. మొత్తానికి గంటాపై వీరు 'దింపుడు కళ్లెం ఆశ' పెట్టుకున్నారన్నది వ్యక్తమవుతోంది. నగరంలో ప్రధాన ప్రజా సమస్యల జోలికి ఈ పార్టీలేవీ వెళ్లడం లేదు. వాల్తేరు రైల్వే డివిజన్ ఊసే లేదు. అటు ప్రభుత్వాలకు పట్టడం లేదు. ప్రధాన పార్టీలేవీ పట్టించుకోవడం లేదు. మోడీ విశాఖ వచ్చి 'రిక్త హస్తంబులిచ్చి వెళ్లినా' రైల్వే జోన్‌పై మాట మాత్రమైనా ప్రస్తావించకపోయినా వీరికి పట్టదు. మరోవైపు ఎప్పటిలాగానే సిపిఎం సహా వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక వంటి సంస్థలు బాధ్యతగానే ప్రజా సమస్యలపై గళమెత్తుతున్నాయి. విశాఖ, ఉత్తరాంధ్ర సమస్యలపై పోరాడుతున్నాయి. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై ఏనాడూ ప్రతిపక్ష పార్టీలు ప్రెస్ కాన్ఫరెన్సులు నిర్వహించిన దాఖలా లేదు. రోజూ పార్టీ ఆఫీసుల్లో కూర్చొని ఒకరినొకరు (వైసిపి-టిడిపి-జనసేన) విమర్శించుకోవడం మినహాయిస్తే మరో పనిలేదు. నగరంలో భూ కుంభకోణాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం వైపు నుంచీ వైఫల్యాలు కోకొల్లలుగా ఉన్నాయి.



IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
S.O.P. 43/2022

Between :
1) Annapurna Banerjee
2) Uday Banerjee
3) Aditya Banerjee ...Petitioners
And:
Nil ...Respondent

GENERAL NOTICE

Whereas the Petitioners filed SOP.43/2022 for grant of Succession Certificate in their favour for the amounts shown in the schedules A & B hereunder mentioned being balance available in the savings bank Account No. 10615758804 of deceased Sudeep Kumar Banerjee in State Bank of India, Dwarakanagar Branch, Visakhapatnam and also all the monies held by late Supeep Kumar Banerjee in the form of FDR's in various Branches of State Bank of India, Visakhapatnam.

SCHEDULE-A:

All the monies held as fixed deposits in the name of Late Sudeep Kumar Barerjee in **State Bank of India, Dondaparthi Branch, Visakhapatnam** with FDR Nos. 30709259537 for an amount of Rs.7,62,341/-, 30546058366 for an amount of Rs.3,12,482/-, 30546057714 for an amount of Rs. 6,24,975/-, 30546057883 for an amount of Rs. 6,24,975/-,30574210488 for an amount of Rs.3,11,312/- and 30574209063 for an amount of Rs.3,11,312/-
State Bank of India, BHPV Township Campus, Visakhapatnam with FDR Nos. 30529165674 for an amount of Rs. 2,20,172/-, 30529162185 for an amount of Rs. 2,19,624/-, 30125182452 for an amount of Rs. 2,89,991/-, 30529163870 for an amount of Rs. 2,20,172/-, and 30712168973 for an amount of Rs. 6,90,544/-.
State Bank of India, Dwaraka Nagar Branch, Visakhapatnam with FDR Nos. 30665763496 for an amount of Rs. 2,62,898/-, 30553748952 for an amount of Rs. 5,81,890/-, 30553749728 for an amount of Rs. 5,81,890/-, 30679501445 for an amount of Rs. 3,92,979/-, 30551750587 for an amount of Rs. 4,36,419/- and 30578999623 for an amount of Rs. 1,47,609/-

SCHEDULE-B:

All the monies held in the savings Bank Account of Late Sudeep Kumar Banerjee in State Bank of India, Dwarakanagar Branch, Visakhapatnam with SB Account No.10615758804 for a sum of Rs.2,77,902-09.

The said SOP stands posted to 26-12-2022 at 10:30 a.m.

Public are therefore hereby called upon to appear before the above Court at **10:30 A.M.** on **26-12-2022** either in person or through an Advocate in order to answer the above petition by submitting objections, If any by anyone or else it will be construed that there are no objections and the matter will be decided in favour of the above named petitioners as prayed for.

M. RAMADAS, Advocate,
47-11-13, Dwrakanagar,
Visakhapatnam,

IN THE HON'BLE COURT OF THE V ADDL. JUNIOR CIIVIL JUDGE AT : VISAKHAPATNAM
O.S.734/2020

Between :
Sri Sabbi Gopi Krishna
and another ...Plaintiffs
And:
Sri Serapu Appala Reddy
and another ...Defendants

SUMMONS

To,
Defendant No.2:
Sri Duvvi Hemanth Kumar,
S/o. Laxman Rao, Hindu,
aged 21 years,
R/at D.No.36-65-1/1,
Reddy Kancharapalem,
Visakhapatnam -530008.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **19-12-2022** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **19-12-2022** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

P.V.V.V. GAJAPATHI RAO,
J.A.S. JYOTHI,
Advocates, Visakhapatnam,
Cell : 98484 15422.

IN THE HON'BLE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.674/2020

Between :
Gandreti Ugadi ...Plaintiff
And:
Muni Muniswamy & another ...Defendants

SUMMONS

To,
Defendant No.2 :
Smt. Muni Lakshmi,
W/o. Muni Subrahmanyam ,
Hindu, aged about 35 years,
R/at D.No.49-2-29/1,
Chakalapeta,
Ramakrishna Nagar,
Lalitha Nagar,
Visakhapatnam-16.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you and the 1st defendant for recovery of amount of Rs.15,49,333/- with subsequent interest and costs and for other reliefs and the same stands posted to **23-12-2022** for your appearance either in person or through a pleader on the above said date at **10:30 A.M.** to answer all material questions, failing which the matter will be heard and determined in your absence exparte, as per law.

B.K.NAIDU, Advocate
Visakhapatnam,
Cell:9848077747

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
E.P. 3/2022 in O.S. 1575/2013

Between:
Kondra Raghunadh ...D.Hr
And:
Ch. Kanaka Raju & others ...J.Drs

NOTICE

To,
J. Dr No.2 :
Charlapu Kanaka Raju,
S/o. late Channa Rao,
Hindu, Aged 63 years,
R/at D.No.36-65-1, Reddy Kancharapalem, Visakhapatnam,
Retired Grade-III,
Emp. No.PEM014944,
S.T.J.M., R & O Yard,
T.M. Department, T.I. Railway,
Visakhapatnam Port Trust,
Visakhapatnam.

Please take notice that the above named D.Hr has file the above E.P.3/2022 against the J.Dr for sent the amount lying in the hands of his Garnishee i.e. FA & CAO, Visakha patnam Port Trust and the same stands posted to **14-12-2022** for your appearance on that day at **10:30 A.M.** You should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, exparte.

(By Order of the Hon'ble Court)
K. RAGHUNADH,
Advocate
Visakhapatnam,
Cell: 9398235698.

IN THE HON'BLE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A.405/2022 in A.S.107/2022

Between :
Reddy Rama Rao (died) & others ...Petitioners/Appellants
And:
Polavarapu Srinivasa Rao & others ...Respondents/Resondents

NOTICE

To,
R-4/R-4: Simma Kishore,
S/o. Eswara Rao, Hindu, aged 52 years, R/at D.No. 6-9-10/1, Peethalavari Street, Chinnawaltair, Visakhapatnam.
R-5/R-5: Simma Kiran Kumar,
S/o.Eswara Rao, Hindu,
aged 45 years, **Rest-do-**
R-6/R-6: Reddy Sunitha,
D/o.Eswara Rao, Hindu,
aged 50 years, **Rest-do-**
R-7/R-7: Simma Anitha,
D/o.Eswara Rao, Hindu,
aged 48 years, **Rest-do-**
R-8/R-8: Balla Uma Naga Satya Kumari, W/o.Late Purushotam, Hindu, aged 53 years, D.No.30-2-10/1, Dabagardens, Visakhapatnam.

Please take notice that the above named Petitioners/Appellants has instituted the above case against you and the matter stands posted to **12-12-2022** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **12-12-2022** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

PILLA RAMA RAO
Advocate
Visakhapatnam, **Cell: 9398014737.**

IN THE HON'BLE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
A.S.107/2022

Between:
Reddy Rama Rao (died) & others ...Appellants
And:
Polavarapu Srinivasa Rao & others ...Respondents

NOTICE

To,
R-4: Simma Kishore,
S/o. Eswara Rao, Hindu,
aged 52 years,R/at D.No. 6-9-10/1,
Peethalavari Street, Chinnawaltair,
Visakhapatnam-17
R-5: Simma Kiran Kumar,
S/o.Eswara Rao, Hindu,
aged 45 years, **Rest-do-**
R-6: Reddy Sunitha, D/o.Eswara Rao, Hindu, aged 50 years, **Rest-do-**
R-7: Simma Anitha, D/o.Eswara Rao, Hindu, aged 48 years, **Rest-do-**
R-8: Balla Uma Naga Satya Kumari, W/o.Late Purushotam, Hindu, aged 53 years, D.No.30-2-10/1, Dabagardens, Visakhapatnam.

Please take notice that the above named Appellants has instituted the above case against you and the matter stands posted to **12-12-2022** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **12-12-2022** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

PILLA RAMA RAO
Advocate
Visakhapatnam, **Cell: 9398014737.**

IN THE HON'BLE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE, AT: VISAKHAPATNAM
Crl. Appeal No. 653/2017

Between:
Yarla Anitha ...Appellant/Accused
And:
G. Lakshmi Bhavani ...Respondent/Complainant

NOTICE

To,
Respondent/Complainant:
G. Lakshmi Bhavani,
W/o. Parusuram, Hindu,
aged 55 years,
R/at D.No. 50-22-12,
Sri Balaji Residency,
TPT Colony,
Seethammadhara,
Visakhapatnam.

Please take notice that the above named Appellant/Accused has instituted the above case against you and the matter stands posted to **12-12-2022** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **12-12-2022** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

V.D.V.N. MURTHY,
Advocate
Visakhapatnam.
Cell: 9848404247.

పలుచోట్ల ప్రపంచ వికలాంగుల దినోత్సవం



పద్మనాభంలో వికలాంగ బాలలకు ఉపకరణాలు అందజేత

ప్రజాశక్తి-పద్మనాభం : వికలాంగ బాలలకు ప్రయోజనకరంగా ఉండేలా భవితా కేంద్రానికి ఫిజియోథెరపిస్ట్‌ను నియమించాలని పలువురు కోరారు. శనివారం స్థానిక భవిత కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంఇఒ శివరాణి ఆధ్వర్యంలో ఆరుగురు పిల్లలకు వీల్‌చైర్లు, నలుగురికి వినికిడి యంత్రాలు, ఇద్దరికి నడకయంత్రాలను అందించారు. గెద్దపేటలో బిఎఫ్‌డిటి రీచ్ మీ ప్రోడక్ట్ జిల్లా కోఆర్డినేటర్ గురునాథరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పద్మనాభం హైస్కూల్ హెచ్ఎం ఎం.బాలామణి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎం ప్రశాంతి,ఐఇఆర్‌టిలు హంస, రాజుకుమార్ పాల్గొన్నారు.

ఆరిలోవ : తోట గరువు, ఎర్నిదుర్గమాంబ ఆలయ ప్రాంగణంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. వికలాంగుల సంఘం సిటీ అధ్యక్షులు డాక్టర్ సురేష్ మీనన్, స్థానిక అధ్యక్షులు ఒమ్మి రామరాజు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ మాధవన్, జెడి ఫౌండేషన్ కన్వీనర్ ప్రియాంక దండి పాల్గొని వికలాంగుల్లో ఆత్మస్థైర్యం నింపేలా మాట్లాడారు. కార్యక్రమంలో జగన్ మురారి, తిరుపతి, శ్రీను బాలకృష్ణ, భద్రం పాల్గొన్నారు.

పిఎం పాలెం: ఆరో వార్డు పిఎం.పాలెంలో విహెచ్‌పిఎస్ అధ్వర్యంలో వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. అనూష కేటరింగ్ అధినేత ఆరో వార్డు వైసిపి నేత పోతిన ప్రసాద్, పోతిన ప్రమీల పాల్గొని కేక్ కట్‌చేసి వికలాంగులకు అందించారు. పండ్లు పంపిణీ చేశారు.. విహెచ్‌పిఎస్ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు డేవిడ్‌రాజు, మధురవాడ డివిజన్ అధ్యక్షుడు చంద్రమౌళి, ఉద్యోగ విభాగం అధ్యక్షుడు ధనరాజ్, శ్రీను, నాగమణి పాల్గొన్నారు.

ములగాడ : ప్రకాష్‌నగర్‌లోని శ్రీ విఘ్నేశ్వర వెంకటసాయి వికలాంగుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ, 62వ వార్డు కార్పొరేటర్ బళ్ళ లక్ష్మణరావు, సంఘ అధ్యక్షుడు ఎస్. శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికార్లు ఇపి.స్. భాగ్యలక్ష్మి, వై.అనసూయా దేవి,స్థానిక నాయకులు కోరాడ ప్రభాకరరావు, దాడి సత్యనారాయణ, స్వప్న, అప్పల రెడ్డి, సంతోష్, అంజలి, రాంబాబు, నూకరాజు రవి, శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికలాంగ మహిళలకు కార్పొరేటర్ సుధ చీరలను పంపిణీ చేశారు. వికలాంగ ఉపకరణాలను, సర్టిఫికెట్లను అందజేశారు.

ఉక్కునగరం : "ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఆర్ఐఎన్ఎల్ వికలాంగ ఉద్యోగులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు ఉక్కు క్రీడా విభాగం ఆధ్వర్యంలో శనివారంకల్నల్ సికె నాయుడు ఉక్కు స్టేడియంలో ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్ (కమర్షియల్) మహంతి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ విభాగాధిపతి డాక్టర్ కె ప్రకాష్, స్టీల్ ఎగ్జిక్యూటివ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాటం చందర్ రావు, కుమార్, విశాఖ స్టీల్‌ప్లాంట్ వికలాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం అద్యక్ష, కార్యదర్శిలు, జాయింట్ సెక్రటరీ కుమార్, నాగబాబు, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్

ప్రజాశక్తి- సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర చైర్మన్ కెకె.రాజు శనివారం గ్రీవెన్స్ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులు, వినతిపత్రాలను స్వీకరించారు. వాటిలో కొన్ని సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు.మిగిలిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అతిత్వరలో పరిష్కరిస్తారనిన అర్జీదారులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ వైసిపి ఎన్నికల పరిశీలకులు చిక్కాల రామారావు, బిసి కమిషన్ సభ్యుడు పక్కి దివాకర్, జివిఎంసి ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు అల్లు శంకరరావు పాల్గొన్నారు.

7న విజయవాడలో 'వైసిపి జయహో బిసి'

ప్రజాశక్తి -సీతమ్మధార : ఈనెల 7న విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే 'వైసిపి జయహో బీసీ, వెనుకబడిన కులాలే వెన్నెముక' సభకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర చైర్మన్ కె.కె రాజు ఆవిష్కరించారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చిక్కాల రామారావు ,వికెపిసిపిఐఆర్ చైర్మన్ చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు, రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, బిసి కమిషన్ సభ్యుడు పక్కి దివాకర్, యాత కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పిల్లి సుజాత, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్లు కంపా హనోక్, అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు సారిపిల్లి గోవింద్, బర్కత్ అలీ పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి -భీమునిపట్నం : పిఎస్ఎం జివిఎంసి ఉన్నత పాఠశాల విద్యార్థులకు వాసవి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ప్రతినిధులు పోతన శెట్టి, అతని సోదరులు కలిసి రూ.30 వేలు విలువైన క్రికెట్ బ్యాట్, బాల్స్, ఇతర క్రీడా పరికరాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తిరుమల శ్రీదేవి, ఆదర్శ హిందీ ప్రేమీ మండలి గౌరవాధ్యక్షులు గంటా నూకరాజు , వ్యవస్థాపక అధ్యక్షులు కెఎస్ఆర్ కృష్ణారావు, పిఇటిలు బైరాగి, లక్ష్మి పాల్గొన్నారు

వేతన బకాయి చెల్లించండి

ప్రజాశక్తి-ఆనందపురం: మధ్యాహ్న భోజన పథక కార్మికుల రెండు నెలల వేతన బకాయి చెల్లించాలని మిడ్డేమీల్స్ కార్మికుల మండల అధ్యక్షురాలు డి.రాము డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నామని, వాటినీ సకాలంలో ఇవ్వకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామన్నారు. మిడ్డేమీల్స్ నిర్వహణను అక్షయపాత్ర నుంచి తప్పించి, పూర్వం మాదిరిగా పాఠశాలల్లోనే వండి వడ్డించేలా భోజన కమిటీలకు అప్పగించాలని కోరారు.

జెడిపై చర్యలకు దళిత సంఘాల డిమాండ్



మాట్లాడుతున్న దళిత సంఘాల నేత రాంబాబు

ప్రజాశక్తి -తగరపువలస : సమస్యలను చెప్పుకునేందుకు వెళ్తున్న దళితులు, దళిత సంఘాల పట్ల అమర్యాదగా వ్యవహరిస్తున్న సాంఘిక సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తిపై చర్యలు తీసుకోవాలని దళిత కులాల సంక్షేమ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు, దళిత ఆదివాసీల సంఘాల జెఎసి కన్వీనర్ పతివాడ రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం విలేకర్లతో మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలను పక్కనబెట్టి ఇటీవల హెచ్‌డబ్ల్యూఒల బదిలీలు ఏకపక్షంగా చేశారన్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను సొంత అవసరాలకు వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. మహిళా ఉద్యోగుల పట్ల కనీస గౌరవం లేకుండా జెడి ప్రవర్తిస్తున్నారన్నారు. జెడిపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ, సిఎం జగన్మోహనరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఎం నాగార్జున, ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో దళిత సంఘాల ప్రతినిధులు పందిరి విజయ్, గంధవరపు కృష్ణ, మద్దిల సుబ్బారావు, మామిడి శివకుమార్, గుడివాడ అప్పన్న, సామంతుల సత్తిరాజు, నరవ రామారావు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం పెట్టండి

ప్రజాశక్తి- గాజువాక: ప్రభుత్వం నిర్ధేశించిన మెనూ ప్రకారం పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు అన్నారు. శనివారం బిసి.రోడ్డు, భానోజీకాలనీ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూశారు. ప్రస్తుతమున్న సామాజిక భవనంస్థలంలోనే రెండంతస్తుల భవనం నిర్మించి, అందులో పాఠశాల, అంగన్వాడీ, సామాజిక భవనం నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నామని, నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామన్నారు.

భగవద్గీతపై క్విజ్ పోటీలు

ప్రజాశక్తి- సింహాచలం: అడవివరం శాఖా గ్రంథాలయంలో యోగ విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో భగవద్గీతపై క్విజ్ పోటీలను నిర్వహించారు రోడ్లు భవనాల శాఖ అధికారి సుబ్రహ్మణ్య వర్మ జ్యోతి ప్రజ్వలన చేసి గీత హారతి లైబ్రేరియన్ ఎన్‌వి. నరసింహం ఆధ్వర్యంలో పోటీల్లో గురుకుల విద్యార్థులు ప్రథమ, ద్వితీయస్థానాల్లో నిలవగా, సంస్కృత పాఠశాల విద్యార్థులు తృతీయస్థానంలో నిలిచారు. రీడర్స్ క్లబ్ అధ్యక్షులు బీబీ రాజేంద్రప్రసాద్ న్యాయనిర్ణేతగా బహుమతులు అందజేశారు.

బంగార్రాజుకు అభినందన

ప్రజాశక్తి -తగరపువలస : గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా భీమిలి మండలం దాకమర్రికి చెందిన జి బంగార్రాజు నియమితుల య్యారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి శనివారం నియామక పత్రం అందజేశారు. సర్పంచ్ చెల్లూరి పైడప్పడు, ఎంపిటిసి నగేష్ బాబు తది తరులు, బంగారు రాజును అభినందించారు.

ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి- గాజువాక : 74వ వార్డు సిద్దేశ్వరం సచివాలయాలలో రెండవ విడత ఇళ్లస్థలాల పట్టాలను స్థానిక కార్పొరేటర్, వైసిపి సోషల్ మీడియా జిల్లాకన్వీనర్ తిప్పల వంశీరెడ్డి శనివారం పంపిణీ చేశారు. నగరంలో సొంతిళ్లు లేక అద్దిళ్లలో నివాసముంటన్న ఎందరికో పట్టాలను ఇచ్చి, సొంతిళు నిర్మాణాలకు ప్రభుత్వపరంగా ఆర్థికసాయం అందిస్తున్న సిఎం జగన్‌ను కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛను అందజేత

ప్రజాశక్తి- సింహాచలం: కాలు విరిగి కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న పోలియో బాధిత వికలాంగురాలు బోర శకుంతల సామాజికి పింఛనును సంబంధిత ప్రాంత వాలంటీరు జ్యోతి, సచివాలయ సిబ్బంది శనివారం ఆసుపత్రికి వెళ్లి అందజేశారు. ఎప్పటిలాగానే పింఛను అందజేతకు శకుంతల ఇంటికి వెళ్లగా ఆమె ఆసుపత్రిలో ఉందని తెలుసుకుని, సంబంధిత టీవీ టవర్ కాలనీ సచివా లయం వెల్ఫేర్ అసిస్టెంట్ ఆరిపాక శ్రీనివాస్ రావు సూచనతో ఆసుపత్రికి వెళ్లి పింఛను అందించారు.

బీమా సాయం

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలో మద్ది గ్రామంలో ఇటీవల మరణించిన కాళ్ల బంగారునాయుడు, కాళ్ల సన్యాసిరావు, పోతల జోగినాయుడు కుటుంబీ కులకు వైఎస్ఆర్ బీమా కింద తక్షణసాయంగా ఒక్కొక్కరికి రూ.పది వేలు చొప్పున అందజేశారు. మిగిలిన రూ. 90వేలు చొప్పున నామినీ ఖాతాల్లో ప్రభుత్వం జమచేస్తుందన్నారు.కార్యక్రమంలో బి సత్యనారాయణ. బి ఎర్రినాయుడు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మట్టిపెళ్లలు పడి ఇద్దరు కూలీలు మృతి

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి ఎనిమిదో వార్డు ఎండాడ వద్ద శుక్రవారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో ఇద్దరు కూలీలు దుర్మరణం పాలయ్యారు. స్థానిక పోలీసుల కథనం మేరకు, ఎండాడ ప్రాంతానికి చెందిన మాదాసి గోవింద్ (41), శ్రీకాకుళానికి చెందిన తిరుపతి(48 ఎంకే గోల్డ్ సమీపంలో మరో కొత్త వెంచర్‌కు శనివారం భూమిపూజ కోసం 30 అడుగుల గొయ్యి సిద్ధం చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు.. ఆరిలోవ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని ఆటోడ్రైవర్ దుర్మరణం

ప్రజాశక్తి -గాజువాక : లారీ ఢీకొని ఆటో డ్రైవర్ దుర్మరణం చెందిన ఘటన గాజువాక పోలీస్‌స్టేషన్ జంక్షన్‌లో శనివారం తెల్లవారుజామున జరిగింది. శ్రీనగర్‌కు చెందిన సింహాద్రి(53), ఆటో మీద కణితి రోడ్డు కెళ్ళి, తిరిగి శ్రీనగర్ వస్తుండగా, పోలీస్ స్టేషన్ దగ్గర వెళ్తున్న లారీని ఢీకొని దుర్మరణం చెందాడు. గాజువాక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెట్రోల్‌తో యువతి హల్‌చల్

ప్రజాశక్తి- గాజువాక : విశాఖపట్నంలోని షీలానగర్ కల్యాణమండపం వద్ద యువకుడు మోసం చేశాడంటూ పెట్రోల్‌తో ప్రియాంక అనే యువతి హల్‌చల్ చేసింది. ఆరునెలల క్రితం భగత్‌పై దిశ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పట్లో కేసునమోదు చేసి భగత్‌ను పోలీసులు రిమాండ్‌కు పంపారు. మూడు నెలల తర్వాత జైలు నుంచి విడుదలైన భగత్, ఇవాళ షీలానగర్‌లో మరో యువతిని వివాహం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న యువతి ప్రియాంక కల్యాణమండపం దగ్గర పెట్రోల్‌తో ఆత్మహత్యకు సిద్ధమైంది. మరో యువతిని పెళ్లి చేసుకుని యువకుడు భగత్ వెళ్లిపోయారు.

మద్యం మత్తులో యువకుడి దారుణహత్య

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ :నగరంలోని సత్యం జంక్షన్‌లో గీత బార్ వద్ద శనివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో విజయనగరం జిల్లా వద్ద శుద్ధ వీధికి చెందిన చిక్కురి చంద్రశేఖర్ (30) దారుణహత్యకు గురయ్యాడు. మద్యం మత్తులో గోవింద్ అనే వ్యక్తి మృతుని తలపై ఐరన్ రాడ్డుతో కొట్టి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. హత్య జరిగిన సమయంలో ఇద్దరు మద్యం తాగి ఉన్నారని పోలీసులు తెలిపారు. నిందితుడు గోవింద్‌ను అదుపులోకి తీసుకుని, ఎంవిపి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు క్యాటరింగ్ పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు వర్తింపజేయాలి

ప్రజాశక్తి -మాధవధార : 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఒబిసిల్లోని పేదలకు ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు వర్తింపజేయాలని ఎపి కాంగ్రెస్ ఒబిసి విభాగం చైర్మన్ మూల వెంకటరావు కోరారు. ఇప్పటివరకు రిజర్వేషన్లు పొందని తరగతులకు పదిశాతం వరకు ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు వర్తింపజేయాలని సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి, 10శాతం రిజర్వేషన్లు జనరల్ కేటగిరీగా భావించి అన్ని తరగతులలో పేదలను అర్హులను చేయాలని కోరారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ అమలులో ఆర్థిక అంశాలను విస్మరిస్తే, నిజమైన పేదలకు అన్యాయం జరుగుతుందన్నారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట

ప్రజాశక్తి -మధురవాడ : పేదోడి సంక్షేమమే లక్ష్యంగా సిఎం జగన్ పాలన సాగుతోందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శనివారం 7వ వార్డు అల్లూరి సీతారామరాజు నగర్‌లో గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జోన్-2 కమిషనర్ బొడ్డేపల్లి రాము, 5వ వార్డు మాజీ కార్పొరేటర్ హనుమంతరావు, 7వ వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, పోతిన మూర్తిబాబు, బంగారు ప్రకాష్, పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, అల్లాడ లింగేశ్వరరావు, పిల్లా సూరిబాబు, నగర కార్పొరేషన్ డైరెక్టర్ కురిటి లోహిత్, 7వ అధ్యక్షురాలు చేకూరి ,రజని, తమ్మినేని వరలక్ష్మి, జే.ఎస్.రెడ్డి, పసుపులేటి గోపి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి -అనందపురం:పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరి ఉందని ఆనందపురం మండల ఉపాధ్యక్షులు పాండ్రంగి శ్రీను అన్నారు. వాతావరణ కాలుష్యం నివారణపై అవగాహనకు సాయి గణపతి కాలేజీ విద్యార్థులు గిడిజాల నుండి నీల కుండీలు జంక్షన్ వరకు బ్యానర్లతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సాయి గణపతి ప్రిన్సిపాల్ ప్రదీప్ వర్మ, ఎన్ఎస్ఎస్ పిఒ అనీల్, పిడి వెంకట్, స్థానికనేతలు లంక రాంబాబు, కోరాడ వెంకట రమణారావు, రౌతు శ్రీను, పల్ల దుర్గ, కోరాడ గిర్రాజు పాల్గొన్నారు

దౌర్జన్యంగా భూకబ్జా

పోలీసులకు బాధితుల ఫిర్యాదు



ఆవేదనలో బాధితులు



కబ్జాదారులు తెచ్చిన సిమెంట్ దిమ్మ

ప్రజాశక్తి-ఆనందపురం: మండలంలోని పెద్దిపాలెం గ్రామానికి చెందిన కూరాకుల సత్యనారాయణ ఖాతా నంబరు 97, సర్వే నెంబరు 130/4లో ఉన్న 72 సెంట్లు భూమిలో సిమెంట్ దిమ్మలు వేసి ఆక్రమణకు పాల్పడుతున్నారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు టీఎస్ 08 ఎఫ్‌యు 3499 నెంబరు గల సఫారీ కారులో గుర్తు తెలియని సుమారు 15 మంది వ్యక్తులు వచ్చి, భూమిని కబ్జాకు యత్నించారని, అడ్డుకోవడానికి ప్రయత్నించగా కబ్జాదారులు వెంట తెచ్చుకున్న గునపాం, కత్తులు, ఐరన్ రాడులతో బాధితులను బెదిరించి దౌర్జన్యానికి పాల్పడ్డారని సత్యనారాయణ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులు కొంతమందిని విచారించగా, విజయవాడకు చెందిన వేములపల్లి రమేష్, గంటా రాజేష్, సులాం సుబ్బయ్య, మగుడి చైతన్య నెల్లూరుకు చెందిన దూమరాజు జనార్ధన భూ కబ్జాకు వచ్చినట్లు బాధితులు తెలిపారు. ఎస్ఐ శ్యాంసుందర్‌కు ఫిర్యాదు చేశారు. నేవీ విన్యాసాల బందోబస్తులోఉన్న సిఐ రామచంద్రరావు వచ్చిన తర్వాత దర్యాప్తు ప్రారంభిస్తామన్నారు.

హిందీ పుస్తకాల వితరణ



హిందీ పుస్తకాలు అందుకున్న విద్యార్థులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక పిఎన్ఎం, జివిఎంసి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పులపర్తి సీతారామయ్య రూ.1600 విలువ గల 10 పరిచయ పుస్తకాలు, బంగ్లామెట్ట ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రెడ్డిపల్లి అప్పలరాజు రూ 3,200 విలువైన 20 ప్రాథమిక, పరిచయ హిందీ పుస్తకాలు పంపిణీ చేశారు. మరో దాత రూ.2 వేలు నగదు సాయం చేశారు. ఆదర్శ హిందీ ప్రేమీమండలి వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణారావు, గౌరవాధ్యక్షులు గంటానూకరాజు, హెచ్ఎం తిరుమల శ్రీదేవి పాల్గొన్నారు.

డాక్టర్ రాంబాబుకు ఘన సత్కారం



రాంబాబును సత్కరిస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

ప్రజాశక్తి - ఆరిలోవ: జీవన్‌దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్, విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబును హైదరాబాదులో ఇండియన్ సొసైటీ ఫర్ హార్ట్ లాంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ వార్షిక సదస్సులో ఘనంగా సత్కరించారు. వైద్యరంగంలో విశేషసేవలు అందించిన పలువురిని సత్కరించిన ఈ సదస్సులో అవయవదానంపై విశాఖతోపాటు శ్రీకాకుళం, విజయవాడ, కర్నూల్ అవగాహన ర్యాలీలు, సదస్సులను నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించినందుకు డాక్టర్ రాంబాబుకు ఈ సత్కారం లభించింది. నేడు బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తులు స్వచ్ఛందంగా అవయవదానానికి వస్తున్నారంటే, దానిలో రాంబాబు కృషి ఎంతో ఉందనిసొసైటీ సభ్యులు అంటున్నారు. కరోనా విజృంభణ వేళ స్టేట్ కోఆర్డినేటర్‌గా విశేష సేవలు అందించిన రాంబాబుకు సొసైటీ అధ్యక్షులు డాక్టర్ సంజీవ్, కిమ్స్ ఆస్పత్రి అధినేత డాక్టర్ భాస్కరరావు జ్ఞాపికను ప్రదానం చేసి సత్కరించారు. రాంబాబును పలువురు అభినందించారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



మహాసభలో మాట్లాడుతున్న కుమార్

ప్రజాశక్తి- తగరపువలస: అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో యూనియన్ భీమిలి జోన్ ప్రథమ మహాసభ జరిగింది. మూడేళ్లలో చేపట్టిన వివిధ పోరాటాలపై సమీక్షించారు. ఈ సందర్భగా సిఐటియు

జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ మాట్లాడుతూ, కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం సహజ వనరులను, ప్రభుత్వ ఆస్తులను ప్రయివేటకు ధారాదత్తం చేస్తోందని మండి పడ్డారు. విశాఖ స్టీల్‌పాంట్, విద్యుత్, ఇన్సూరెన్స్, బ్యాంకులు వంటి ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటుకు కట్టబెట్టడం దారుణమని, దీని వల్ల రిజర్వేషన్లు కొండెక్కి పోతాయన్నారు. ప్రత్యేకహోదా, ఇతర విభజన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రశ్నించలేని స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. సమస్యలు, హక్కులపై ప్రశ్నిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులపై ప్రభుత్వం నిర్బంధాలు కొనసాగించడం దారుణమన్నారు. సిఐటియు జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి అధ్యక్షతన జరిగిన సభలో యూనియన్ నేతలు రవ్వ నరసింగరావు, ఎస్ అప్పల నాయుడు, నీలాతి రాము, కె వెంకటలక్ష్మి మాట్లాడారు.

పలు తీర్మానాలు

సిఐటియు భీమిలి జోన్ ప్రథమ మహాసభలో అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, పరిశ్రమల మూసివేతతో ఉపాధి కోల్పోయిన కార్మికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, జ్యూట్ కార్మికులు పేమెంట్ ఆఫ్ వేజెస్ కింద పరిహారం చెల్లించాలని కోరుతూ మహాసభలో తీర్మానించారు. యూనియన్ జెండాను సీనియర్ నాయకులు ముద్దాడ రాము ఆవిష్కరించారు. అంగన్వాడీ, ఆశ వర్కర్లు, ఆటో, ముఠా, జ్యూట్, క్వారీ, జీవిఎంసి, పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేధింపులపై నిరసన



సిఐటియు ఆధ్వర్యాన ఆందోళన చేస్తున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి -మధురవాడ : పారిశుధ్య కార్మికులను వేధింపులకు గురిచేస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఐదో వార్డు మారికివలస, రాజీవ్ గృహకల్ప సచివాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నేత డి.అప్పలరాజు మాట్లాడుతూ, 98వ వార్డులో వేలాది ఇళ్లు, అనేక అపార్ట్‌మెంట్లలో చెత్తసేకరణకు వెళ్లే క్లాప్ వాహనాలకు కేవలం ఒక్కరే పారిశుధ్య కార్మికుడిని పంపడం వల్ల వారిపై పనిభారం పడుతోందన్నారు. అలాగే చెత్తసేకరణకు వెళ్లిన కాంట్రాక్టు కార్మికులకు సరైన పనిముట్లు, రక్షణ పరికరాలను ఇవ్వాలని అడిగితే శానిటరీ ఇన్‌స్పెక్టర్ కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, కక్షసాధింపు చర్యలకు పాల్పడడం దారుణమన్నారు. మధురవాడ ప్రాంతంలో జనాభాకు తగ్గట్టుగా పారిశుధ్య కార్మికులన పెంచాలని, వేధింపులకు గురిచేస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై విచారణ జరిపించి, చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జోన్ అధ్యక్ష,కార్యదర్శులు డి అప్పలరాజు, పి రాజ్‌కుమార్, మున్సిపల్ యూనియన్ నాయకులు జి.కిరణ్, జి.విజయ్, కె.పైడిరాజు, కె. కొండమ్మ, వి సంధ్య, భవానీ, ఎ. మాధవ, జె.విజయమ్మ, టి నాగరాజు పాల్గొన్నారు.

సమగ్ర భూసర్వేతో వివాదాలు పరిష్కారం



పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్, జెసి విశ్వనాథన్

ప్రజాశక్తి- పెందుర్తి : డ్రోన్ల సాయంతో సమగ్ర సర్వేతో భూవివాదాలన్నీ పరిష్కారమౌతాయని స్థానిక ఎమ్మెల్యే అదీప్‌రాజ్ అన్నారు. శనివారం రాజయ్యపేటలో రైతులకు సమగ్ర భూసర్వే ఎల్‌పిఎం పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వందేళ్ల తర్వాత భూసర్వే నిర్వహించిన ఘనత సిఎం జగన్‌కు దక్కుతుందన్నారు. దీనిపై అసెంబ్లీలో ప్రస్తావన వచ్చినపుడు సాధ్యం కాదంటూ విపక్ష నేత చంద్రబాబు ఎద్దేవా చేస్తే, సిఎం జగన్ చేసి చూపించారన్నారు. జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ మాట్లాడుతూ డ్రోన్లు సాయంతో సమగ్ర భూసర్వేతో భూరికార్డులన్నీ పక్కాగా సిద్ధమౌతాయని, తర్వాత తారుమారుకు అవకాశం లేకపోవడంతో వివాదాలకు ఆస్కారముండదన్నారు. ఈ రికార్డుల ఆధారంగా త్వరలోనే సచివాలయాల్లోనే భూరిజిస్ట్రేషన్ల ప్రక్రియ మొదలౌతుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ హుస్సేన్, తహశీల్దార్ ఆనందకుమార్, ఎంపిపి మదుపాడ రమణి, జెడ్‌పిటిసిఉప్పల దేవి పాల్గొన్నారు

పాలిటెక్నిక్ విద్యార్థినులకు ఉన్నతోద్యోగాలు



రేణుక



పావని



జయ

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో 2016-19లో డిప్లొమా ఇన్ కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్ (డిసిసిపి) విద్యనభ్యసించి, 2021లో పట్టా పొందిన కె.పావని, ఎం.కుమారి, జయ, ఎస్.రేణుకలకు ఎపి అత్యున్నత న్యాయస్థానంలో కోర్ట్ మాస్టర్, పర్సనల్ సెక్రెటరీలుగా ఉన్నతోద్యోగాలు వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.పద్మావతి తెలిపారు. శనివారం వీరిని కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతితోపాటు డిసిసిపి శాఖాధిపతి డాక్టర్ రాజేశ్వరి, ఇతర శాఖాధిపతులు, అధ్యాపకులు అభినందించారు. వారు చదివే కాలంలో డిసిసిపి శాఖాధిపతిగా ఉన్న శివకుమార్ షార్ట్ హ్యాండ్‌లో ఇచ్చిన శిక్షణ, నైతిక మద్దతు వల్లనే వారికి ఈ ఉద్యోగాలు వచ్చాయన్నారు.

టెక్నికల్ కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -కంచరపాలెం: స్థానిక ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాలలో . 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి సిసిఐసి /సేఫ్టీ కోర్సులలో శిక్షణకు ఈనెల 5 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నటు కాలేజ్ ప్రిన్సిపల్ కె .వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు ఇండస్ట్రియల్ సేఫ్టీ కోర్సు ఏడాది, ఫైర్ సేఫ్టీ కోర్సు ఆరు నెలలు, ఆఫీస్ ఆటోమేషన్ కోర్సు మూడు నెలల శిక్షణాకాలం ఉంటుందన్నారు ఆసక్తి గల అభ్యర్థులు కార్యాలయ వేళల్లో నేరుగా గానీ, 9912340281, 7901505682 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చన్నారు

'అప్పుల్లో ముంచేశారు.. ఇదేం ఖర్మ'



మాట్లాడుతున్న మాజీ మంత్రి బండారు

ప్రజాశక్తి-పెందుర్తి : రాష్ట్రంలో ఇసుమంతైనా సంపద సృష్టి జరగకపోగా, లక్షల కోట్ల అప్పుల్లో ముంచేశారని, జగన్ పాలనలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ పట్టిందని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మండిపడ్డారు. శనివారం ఎస్ఆర్.పురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారుఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ, మూడున్నరేళ్లలో వీసమెత్తు అభివృద్ధి జరగలేదని, కొత్త పరిశ్రమలు రాకపోగా, ఉన్నవి తరలిపోయాయని, ఫలితంగా నిరుద్యోగిత శాతం బాగా పెరిగిందన్నారు. జనాల్లోకి వైసిపి ప్రభుత్వపాలనపై ప్రజాభిప్రాయం తెలుసుకుంటామన్నారు. జెడ్‌పి మాజీ ఫ్లోర్‌లీడర్ నారాయణరావు, మండల అధ్యక్షుడు కారక దేముడు టిడిపి నేతలు పాల్గొన్నారు

'ఉక్కు' పరిరక్షణకు ప్రత్యక్ష పోరాటం



సమావేశంలో మాట్లాడుతున్న టిఎన్‌టియుసి నేతలు

ప్రజాశక్తి- విశాఖపట్నం : విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం కావాలని విజయవాడలో జరిగిన జాతీయ టియన్‌టియుసి ప్రతినిధుల సమావేశంలో నిర్ణయించినట్లు ఆ యూనియన్ నేతలు తెలిపారు. టియన్‌టియుసి రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఆర్ రామ్మోహనరావు, అధ్యక్షులు చాగంటి నరసింహారావు, గౌరవ అధ్యక్షులు జి శేషగిరిరావు సెక్రెటరీ జనరల్ జెవి నరసింహమూర్తి ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడిరాజు, వైస్ చైర్మన్ పాండురంగ జయరాజు, నారా జోషి ఇతర రాష్ట్రాల ప్రతినిధులు కరణం సత్యారావు. సేతుపతి రమేష్, ఎంకె రెడ్డి ఎం. ప్రకాష్ యాదవ్. రాజు రవీంద్ర పాశ్వాన్ తదితరులు పాల్గొని, యూనియన్ బలోపేతానికి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. త్వరలో పూర్తిస్థాయిలో కమిటీలు వేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై రాజీలేని సమరశీల పోరాటానికి సిద్ధం కావాలని విజయవాడ సమావేశంలో తీర్మానించారు.

చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత



క్రీడల్లో పాల్గొన్న యాపిల్ ఐ స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి -గాజువాక : చదువుతోపాటు క్రీడలకూ ప్రాధాన్యతనివ్వాలని, తద్వారా పిల్లల్లో మానసికోల్లాసం, పోటీతత్వం పెరుగుతుందని ఎయు క్రీడా విభాగం డీన్ ప్రొఫెసర్ విజయమోహన్ అన్నారు. శనివారం గాజువాక శ్రీనగర్‌లోని యాపిల్‌ఐ పాఠశాల తొమ్మిదో వార్షికోత్సవంలో మాట్లాడుతూ, క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరుప్రఖ్యాతులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. యాపిల్ ఐస్కూల్ చైర్మన్ బలరామకృష్ణ మాట్లాడుతూ, తమ పాఠశాలలో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ప్రమీల ముఖర్జీ పాల్గొన్నారు.

6న నేవీ నిర్వాసితుల సమస్యలపై భారీ ర్యాలీ

- ఆందోళన విరమించాలని కోరిన మత్స్యశాఖ జెడి
- అధికారుల మోసంపై నిలదీసిన బాధితులు



ఆందోళనలో పాల్గొన్న నేవీ నిర్వాసితులు

ప్రజాశక్తి-రాంబిల్లి

నేవీ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 6న రాంబిల్లి తహశీల్దారు కార్యాలయం వరకు ఎనిమిది గ్రామాల నిర్వాసితులతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు నేవీ నిర్వాసిత జెఎసి నాయకులు తెలిపారు. నేవీ గేట్ వద్ద నిర్వాసితులు చేస్తున్న ఆందోళన శనివారం నాటికి 34వ రోజుకు చేరింది. ఈ ధర్నా శిబిరం వద్దకు మత్స్యశాఖ జెడి లక్ష్మణరావు శనివారం వచ్చి నిర్వాసితులతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ కొన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు కదా, సహకరించి టెంటు తీసేస్తే బాగుంటుందని చెప్పారు. దీనిపై నిర్వాసితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గేట్లు బంధించి, డ్రెజ్జింగ్ పనులు చేపట్టి, చేపల వేటకు జెట్టీ నిర్మాణం చేయకపోవడమా? మాకు చేసే న్యాయం? అని ప్రశ్నించారు. జెట్టీ కట్టకపోతే తాము చేపల వేట ఎలా చేస్తామని నిలదీశారు. రెండు నెలల పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుందామని ప్రయత్నించడమా? జిల్లా కలెక్టర్ చేస్తున్న న్యాయం అని అడగడంతో మత్స్యశాఖ జెడి వెనుదిరుగారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నిర్వాసిత నాయకులు స్పష్టం చేశారు. ఈనెల 6న జరగనున్న ర్యాలీకి పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. తక్షణమే జెట్టీని నిర్మించాలని, అంత వరకు నేవీ గేట్లు తెరిచి శారదా నది గుండా వేటకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశ రక్షణ కోసం భూములు, నదులు, గ్రామాలు తీసుకొని, ఉపాధి కల్పిస్తామని, మెరుగైన జీవితం వస్తుందని నమ్మించి, ఇప్పుడు తమ సమస్యలపై ఆలోచన చేయకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా తమ న్యాయమైన సమస్యలను జిల్లా అధికారి యంత్రాంగం, ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



చీరలు పంపిణీ చేస్తున్న రామ్‌కీ చైర్మన్ రామిరెడ్డి

వృద్ధులకు దుప్పట్లు, చీరల పంపిణీ

ప్రజాశక్తి- అనకాపల్లి : రామ్‌కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని వెంకుపాలెం ఉదయ శాంతి ఆశ్రమంలో శనివారం వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ఎంవి రామిరెడ్డి మాట్లాడుతూ పెద్దల అనుభవాలను గ్రంథస్తం చేయాల్సిన అవసరం ఉందని, అవి రేపటి పౌరులకు పాఠ్యాంశాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. ఉచితంగా సేవలందిస్తున్న ఆశ్రమ నిర్వాహకులను అభినందించారు. ఆశ్రమంలో వంట చేస్తున్న వృద్ధ మహిళ భర్తకు ప్రమాదం జరిగిందని తెలుసుకున్న రామిరెడ్డి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం అదే గ్రామంలో పిల్లల ఆశ్రమాన్ని సందర్శించి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామ్‌కీ ఫౌండేషన్ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు కనుమెట్ల శ్రీకాంత్, ప్రాజెక్టు మేనేజర్ కొల్లి శ్రీనివాసరెడ్డి, ఆదర్శ మ్యాక్స్ పర్యవేక్షకులు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు

పర్సంటేజ్ డిమాండ్ చేయడం తగదు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : గ్రామ పంచాయతీల బిల్లులు మంజూరులో ట్రెజరీ అధికారులు పర్సంటేజ్ డిమాండ్ చేయడం తగదని వైసిపి మండల నాయకులు, సర్పంచ్‌లు అభ్యంతరం వ్యక్తం చేశారు. శనివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మాడుగుల సబ్ ట్రెజరీ అధికారులు బుచ్చయ్యపేట మండలంలోని 35 గ్రామపంచాయతీ నుండి బిల్లుల కోసం సబ్ ట్రెజరీకి బిల్లులు సమర్పిస్తే 2 శాతం పర్సంటేజ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గ్రామ సర్పంచ్‌లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. దీని వల్ల తాము చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సమావేశంలో వైసిపి మండల అధ్యక్షులు కొల్లిమల్ల అచ్చం నాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, దిబ్బిడి సర్పంచ్ పెద్దిరెడ్డి మాణిక్యం, ఆర్.శివరామపురం సర్పంచ్ నమ్మి అప్పలరాజు, వైసిపి మండల నాయకులు దాకారపు నాగరాజు, వైస్ ఎంపిపి గొంప వెంకటేశ్వర రాజు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

బికెఎం రాష్ట్ర మహాసభ కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి- దేవరాపల్లి : ఈనెల 10న విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ బహుజన కళామండలి 25వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని బహుజన కళా మండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కాటపల్లి అప్పారావు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ సంఘం సభ్యుల సమక్షంలో శుక్రవారం మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలకు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన దళిత, బహుజన కవులు, రచయితలు, మేధావులు కళాకారులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సంఘం సభ్యులు ఉల్లి దేముళ్ళు, కాటపల్లి అప్పారావు, సబ్బవరపు శివశంకర్, కాటపల్లి నాగభూషణం, ఉల్లి చింతాలు, ఉల్లి గురువులు, మురళి, ఈశ్వరరావు, సన్నీ పాల్గొన్నారు.

బిసి గర్జనకు తరలిరండి

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : ఈనెల 7న విజయవాడలో జరగనున్న బీసీ గర్జనకు మండలలోని అన్ని గ్రామాల నుండి సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని వైసీపీ మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చం నాయుడు శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 6వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు మండల కేంద్రం నుండి శాసనసభ్యులు రమణమూర్తి రాజు ఏర్పాటు చేసిన బస్సులలో బయలుదేరనున్నట్లు పేర్కొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం



తుమ్మపాల ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి-అనకాపల్లి

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ శనివారం మండలంలోని పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా నాడు-నేడు నిధులు రూ.28 లక్షలతో అభివృద్ధి చేసిన తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. వెంకుపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రూ.19 లక్షలతో అభివృద్ధి చేసిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని, రూ.17.30 లక్షలతో నిర్మించిన సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని ప్రారంభించారు. ఆ గ్రామంలో రైతు భరోసా కేంద్రానికి 11 సెంట్లు స్థలం ఇచ్చిన ఆడారి రామ అప్పారావుకు వేరే చోట ఆయనకు 11 సెంట్లు స్థలాన్ని ఇవ్వాలని తహశీల్దారును ఆదేశించారు. తగరంపూడిలో నాడు-నేడు నిధులు రూ.34 లక్షలతో ఆధునికీకరించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొర్లి సూరిబాబు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్, నాయకులు మళ్ల బుల్లిబాబు, భీశెట్టి జగన్, తహశీల్దారు గంగాధర్‌రావు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ దివాకర్, ఎంపీటీసీ రాపేటి వెంకటేశ్వరరావు, విల్లూరి సూర్య కుమారి చంద్రశేఖర్, తుమ్మపాల, వెంకుపాలెం, తగరంపూడి సర్పంచులు తట్ట పెంటయ్య నాయుడు, రాపేటి నాగేశ్వరరావు, యాదగిరి అప్పారావు, ఏఎంసి మాజీ చైర్మన్ మలసాల కిషోర్, కలగా గున్నయ్య నాయుడు పాల్గొన్నారు.

నిర్వాసితుల సమస్యలపై ఆర్‌డిఒకు వినతి



ఆర్‌డిఒకు వినతిపత్రం ఇస్తున్న తిమ్మరాజుపేట నిర్వాసితులు

ప్రజాశక్తి-మునగపాక రూరల్

అనకాపల్లి - అచ్యుతాపురం రోడ్డు విస్తరణ నిర్వాసితులకు పరిహారం అందించే విషయంలో సమన్యాయం చేయాలని సిఐటియు మండల నాయకులు ఎస్.బ్రహ్మాజీ, టిడిపి నాయకులు భీమరశెట్టి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని తిమ్మరాజుపేట నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ శనివారం అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తిస్థాయి సమాచారం లేకుండా నవంబర్ 30న తిమ్మరాజుపేట గ్రామానికి వచ్చిన ఆర్డీవో జనాలు లేకుండానే నలుగురైదుగురుతో పరిహారం గురించి మాట్లాడం ఏమిటని ప్రశ్నించారు. మునగపాక, నాగులపల్లి గ్రామాలలో ప్రకటించిన పరిహారం కన్నా తిమ్మరాజుపేట గ్రామానికి తక్కువ పరిహారం ఇవ్వడం అన్యాయమన్నారు. తిమ్మరాజుపేటలో ఇంటర్నేషనల్ స్కూలు, నీట్ కోర్సు కేంద్రం, ఇఎన్‌టి హాస్పిటల్ ఉన్నాయని, అభివృద్ధిలో మునగపాక, నాగులపల్లి కంటే ముందున్న తిమ్మరాజుపేటలో భూముల విలువల కూడా సమానంగా సరితూగుతుందని తెలిపారు. కావున తిమ్మరాజుపేట గ్రామానికి ప్యాకేజీ విషయంలో సమన్యాయం చేయాలని, లేకుంటే భూములు ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నిర్వాసితుల సంఘం కార్యదర్శి బుద్ధ రంగారావు, తిమ్మరాజుపేట నిర్వాసితులు శరగడం గోవింద, తులసిరావు, శరగడం వెంకట చంద్రరావు, దాడి వెంకట మహాలక్ష్మి నాయుడు, సరగడం అప్పలనాయుడు ఉన్నారు.

జిల్లా అధికారుల సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి- అనకాపల్లి

అనకాపల్లి జిల్లా అధికారుల సంక్షేమ సంఘం కార్యాలయాన్ని స్థానిక కలెక్టరేట్‌లో శుక్రవారం రాత్రి కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి ప్రారంభించారు.. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, అధ్యక్షులుగా జిరామారావు (సిపిఓ), ప్రధాన కార్యదర్శిగా పి.లక్ష్మణరావు (మత్స్యశాఖ జెడి), కోశాధికారిగా జిఎం శ్రీధర్ (జిఎండిఐసి), ఉపాధ్యక్షులుగా రాజేశ్వరి (బిసి వెల్ఫేర్ డిడి), జి లక్ష్మణ్ (డీఎఫ్ఓ), జాయింట్ సెక్రటరీలుగా డాక్టర్ ఎ.హేమంత్ కుమార్ (డిఎంఅండ్‌హెచ్‌ఓ), ఎన్.సరోజినీ (మెప్మా పిడి), రమేష్ (ఆర్ అండ్ బి ఈఈ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని కలెక్టర్, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాను నెంబర్ వన్ స్థానంలో నిలపాలన్నారు. స్నేహ పూర్వక వాతావరణంలో అధికారులు పనిచేస్తే జిల్లాకు మంచి పేరు వస్తుందని చెప్పారు.

సమస్యలపై ప్రత్యక్ష పోరాటానికి కార్యాచరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లాలో నెలకొన్న ప్రధాన సమస్యలపై ప్రత్యక్ష పోరాటానికి కార్యాచరణ రూపొందిస్తున్నట్టు టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ మూడున్నర ఏళ్ల పాలనలో అనేక రైతాంగ సమస్యలు తిష్ట వేశాయన్నారు. తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ మూత పడిందని, సాగునీరు అందించే గ్రోయిన్లు పూర్తిగా మరమ్మతులకు గురయ్యాయని, పోలవరం ఎడమ కాలువ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టులు మూల పడ్డాయని తెలిపారు. సుగర్ ఫ్యాక్టరీని ఆధునికీకరిస్తామని ఎన్నికలకు ముందు నమ్మబలికి, అధికారంలోకి వచ్చిన తరువాత ఆ ఊసే ఎత్తకపోగా, ఫ్యాక్టరీకి ఉన్న సుమారు రూ.350 కోట్ల ఆస్తులను కాజేసేందుకు పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు మళ్ల గణేష్, కోట్ని రామకృష్ణ పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి - కశింకోట : కశింకోట పంచాయతీ, సత్యానగర్ కాలనీ (సత్తెమ్మ కాలనీ)లో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పూజలు నిర్వహించి, హోమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెంటకోట రాము, సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు, వేగి గోపికృష్ణ, వేగి వెంకటరావు, తాకాసీ కృష్ణ, రాళ్లపల్లి శ్రీను, కలగా శివనందం, కలగా చిన్నారెడ్డి త్రినాథ, పెంటకోట తాతారావు, జగన్నాథం, పాతాళ సత్యనారాయణ, గోంతిన రమణా, గొళ్ళవిల్లి శంకర్ పాల్గొన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియ పరిశీలన

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని కొత్తూరు సచివాలయం, డిఎవి స్కూల్ వద్ద ఉన్న సచివాలయాన్ని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ శనివారం సందర్శించి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి నాయకుడిని ఎన్నుకోవడంలో ఓటర్ పాత్ర అత్యంత కీలకమని, అటువంటి ఓటు హక్కు కోసం 2023 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని సూచించారు. మండలంలోని పలు గ్రామాల పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల జాబితాలో పేర్లు మార్పులు చేర్పులు, కొత్త ఓట్ల నమోదు జరుగుతుందని చెప్పారు. పోలింగ్ కేంద్రాలతో పాటు ఆన్లైన్ విధానంలో కూడా నమోదు చేసుకోవచ్చన్నారు. డిఆర్ఒ వెంట డిప్యూటీ తహశీల్దారు శ్రీరామ్మూర్తి, ఆర్ఐ రమేష్ ఉన్నారు.

ఓటరు జాబితా తనిఖీ

బుచ్చయ్యపేట : ఎన్నికల స్పెషల్ డ్రైవ్లో భాగంగా గున్నెంపూడిలో బిఎల్ఒ కేంద్రాలను తహశీల్దార్ ఎస్వి అంబేద్కర్ శనివారం సందర్శించారు. ఓటరు జాబితా తనిఖీ చేశారు. డెత్‌లు ఉంటే పంచాయతీ డెత్ సర్టిఫికెట్, లేదా సంబంధిత కుటుంబీకుల నుండి ధ్రువీకరణ పత్రాలు తీసుకుని జాబితా నుండి తొలగించాలని సూచించారు. కొత్తగా నమోదు చేసుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఘంటసాల శత జయంతి వేడుకలు

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రముఖ నేపథ్య గాయకులు ఘంటసాల శత జయంతి వేడుకలు శనివారం సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బల్ల నాగభూషణం ఆధ్వర్యంలో స్థానిక వర్తక సంఘం ఆదినారాయణ మహిళ కళాశాలలో నిర్వహించారు. ఘంటసాల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ఘంటసాల పాటల పోటీలు నిర్వహించగా, 25 మంది పాల్గొన్నారు. వీరిలో ఉత్తమంగా గానం చేసిన ఐదుగురికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు యు.సత్యనారాయణ, విన్నకోట నీలేష్ గుప్తా, ఆర్.మల్లేశ్వరరావు, పిరాట్ల నరసింహమూర్తి, కళాశాల ప్రిన్సిపల్ పి.రూప, బి.జగన్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

సంజీవని జనరిక్ మందుల షాపు ప్రారంభం

ప్రజాశక్తి- కశింకోట : కశింకోట జాతీయ రహదారికి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్ఆర్ సంజీవని జనరిక్ మందుల షాపును శనివారం వైసిపి అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు నిర్వాహకులు డాక్టర్ ప్రకాష్‌రావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ అన్ని రకాల మందులు అతి తక్కువ ధరలలో లభ్యమవుతాయని చెప్పారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఈ నెల 21న సామూహిక గృహప్రవేశాలు జరగాలని డీఎల్డీవో మంజులవాణి కోరారు. హౌసింగ్ డే సందర్భంగా మండలంలోని ఒంపోలు, టి.సిరసపల్లి గ్రామాలలోని జగనన్న లేఅవుట్లను శనివారం ఆమె పరిశీలించారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బాబ్జి, ఎంపీడీవో రవికుమార్, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, ఈవోపీఆర్డి ఈశ్వరరావు, శిరసపల్లి సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి, ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

దేవరాపల్లి : హౌసింగ్ డే సందర్భంగా స్థానిక సచివాలయం - 2 పరిధిలోని ఇళ్ల లబ్ధిదారులతో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి సమావేశం నిర్వహించారు. ఈ నెల 15 నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. ఐరన్, సిమెంటు కావలసిన లబ్ధిదారులు వాలంటీర్లకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ గోవింద్, అసిస్టెంట్ ఇంజనీర్ రఘురాం, వీఆర్వోలు బి.నాగేశ్వరరావు, నూకరాజు, పంచాయతీ కార్యదర్శి ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళల బయోమెట్రిక్ నమోదు

ప్రజాశక్తి-కశింకోట : వైఎస్ఆర్ ఆసరా పథకం 3వ విడత రుణమాఫీ నిమిత్తం మండలంలోని ఎన్జి పాలెం పంచాయతీలో డ్వాక్రా గ్రూపు సభ్యుల బయోమెట్రిక్ నమోదు శనివారం చేశారు. వెలుగు సిసిలు, విఒఎలతో యుద్ధ ప్రాతిపదికన డ్వాక్రా సభ్యుల ఆధార్ నెంబర్, పొదుపు ఖాతా నెంబర్ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎపిఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ కశింకోట మండలంలోని 1537 స్వయం సహాయక సంఘాలకు చెందిన 15,805 డ్వాక్రా మహిళలకు ప్రతి ఏడాది రూ.13.27 కోట్లు వారి ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని చెప్పారు.

ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

పలు చోట్ల ట్రై సైకిళ్లు, వీల్‌చైర్లు, పలు పరికరాలు పంపిణీ

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని శనివారం జిల్లాలోని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల వికలాంగులకు ట్రై సైకిళ్లు, దుస్తులు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట

వికలాంగుల సంక్షేమానికి వైసిపి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, త్వరలో వారి పింఛన్ పెంచే ఆలోచన ఉందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. వికలాంగుల దినోత్సవం సందర్భంగా బుచ్చయ్యపేటలో వికలాంగులకు ట్రై సైకిళ్లు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మరిసా నాని, ఎంపీడీవో సువర్ణ రాజు, వికలాంగుల సంఘం ప్రతినిధి కె.వెంకట్రావు పాల్గొన్నారు.

సబ్బవరం : స్థానిక భవిత కేంద్రంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి రామునాయుడు వికలాంగులకు వీల్ చైర్లు, సిపి చైర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం టీచర్లు సింహాద్రప్పుడు, బేబీ రాణి, స్పెషల్ స్కూల్ అసిస్టెంట్ లెక్కల పద్మ, వైసీపీ నాయకులు కోటన రాము, సబ్బవరపు నారాయణమూర్తి, కర్రి బాబు, ఎంపీటీసీ బైలపూడి దేముడు బాబు, సబ్బవరపు దేముడు బాబు పాల్గొన్నారు.

అనకాపల్లి : మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కార్యాలయంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా వైసిపి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొణతాల భాస్కరరావు, పీలా రాంబాబు, కాండ్రేగుల శ్రీరామ్, శిల్పశెట్టి బాబి, దాడి ఈశ్వరరావు, కటారి దేవుడు, ఇతర నాయకులు పాల్గొన్నారు. అనకాపల్లి ఉడ్‌పేట విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పాత్రపల్లి వీరు యాదవ్ ఆధ్వర్యంలో వికలాంగులకు పరికరాల పంపిణీ చేశారు. ఎస్బి గ్రూప్స్ అధినేత కాండ్రేగుల శ్రీరామ్ చేతుల మీదుగా ట్రై సైకిళ్లు, చంక కర్రలు, బ్లైండ్ స్టిక్స్, ఎల్బో స్టిక్స్ పంపిణీ చేశారు. ఈ పరికరాలకు విజువల్ చాలెంజర్స్ అసోసియేషన్ నాయకులు కొరుప్రోలు వెంకటేశ్వరరావు, రైతు స్వరాజ్య వేదిక కన్వీనర్ బాలు గాడి, విశాఖపట్నం వాస్తవ్యులు పల్లా నరేష్ ఆర్థిక సాయం అందించినట్లు వీరుయాదవ్ తెలిపారు. వికలాంగుల దినోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ వికలాంగులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి వికలాంగుల విభాగం నాయకులు నాదముని ఫణీంద్ర, బుద్ద కాశి విశ్వనాథ్, పిల్ల లక్ష్మీనారాయణ, బత్తుల రాజా, శైలేష్ పాల్గొన్నారు.





కశింకోట భవిత కేంద్రంలో చిన్నారులతో ఎంపిపి కలగా లక్ష్మి, సబ్బవరం భవిత కేంద్రంలో వీల్ చైర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కశింకోట : స్థానిక భవిత కేంద్రం వద్ద జరిగిన వికలాంగుల దినోత్సవంలో ఎమ్‌పిపి కలగా లక్ష్మి పాల్గొని మాట్లాడుతూ అంగవైకల్యాన్ని జయించి ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్ టి.రమణమ్మ, వికలాంగుల ఉపాధ్యాయులు కోమాకులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. తాళ్లపాలెం నూకాంబికా ఆలయం వద్ద సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో 200 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు.

యలమంచిలి : స్థానిక స్టేషన్ రోడ్డు హైస్కూలు భవిత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వికలాంగులకు ఎంపిపి బోదెపు గోవింద చేతుల మీదుగా ట్రై సైకిళ్ళు, వీల్ చైర్లు, వినికిడి పరికరాలు అందించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ విశ్వనాథం, విశ్వేశ్వరరావు, హెచ్ఎం పాల్గొన్నారు.

దేవరాపల్లి : స్థానిక భవిత పిల్లల సంరక్షణ కేంద్రంలోని చిన్నారులకు ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు ట్రైసైకిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, ఎంఇఒ సిహెచ్.రవీంద్రబాబు పాల్గొన్నారు.

చోడవరం : ఆర్క్ స్వచ్ఛంద సంస్థ స్థాపించిన విశాఖ జిల్లా వికలాంగుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు దుగ్గిరాల రవికుమార్ ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్.అరుణశ్రీ, నన్నయ యూనివర్సిటీ పూర్వపు వైస్ ఛాన్సలర్ ఆచార్య ముర్రు ముత్యాల నాయుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాసులమ్మ, ఇఒఆర్డి చైతన్య, రిటైర్డ్ ఆర్‌జెడి తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి : విభిన్న ప్రతిభ వంతుల విద్యార్థులకు ప్రతీ ఒక్కరూ తగిన విధంగా చేయూతనందించాలని ఎంఈఓ డివిడి ప్రసాద్ కోరారు. శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వీల్ చైర్లతో పాటు వినికిడి యంత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, సాధారణ విద్యార్థులు వలే విభిన్న ప్రతిభ వంతులు కూడా నేటి సమాజంలో అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భవిత ప్రత్యేక ఉపాధ్యాయుడు పి.సిహెచ్. వి.ఎన్.మూర్తి, ఎమ్ఆర్సీ సిబ్బంది ఝాన్సీ, శేఖర్, అప్పలనాయుడు, గంగేశ్వరరావు, జ్యోతి, దేవి పాల్గొన్నారు.

గొడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా పాఠశాలలో వారం రోజులపాటు ఆటలు పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రత్యేక ఉపాధ్యాయురాలు షేక్ యాస్మిన్, ప్రధాన ఉపాధ్యాయులు రామా ప్రతాపరావు పాల్గొన్నారు.

చీడికాడ : వికలాంగులు ఐక్యతగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని జాతీయ వికలాంగుల హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మారేడు పూడి రమణబాబు తెలిపారు. చీడికాడలో ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు శనివారం జరిగాయి. రమణబాబు మాట్లాడుతూ, వికలాంగులమని ఎవరు అధైర్య పడవద్దని, అందరం కలిసికట్టుగా ఉంటే ఏ పనైనా సాధించుకోవచ్చు అన్నారు. ఎంపీపీ కురచా జయమ్మ మాట్లాడుతూ, వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఎర్ర అప్పారావు, జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు జి.రాము, నియోజవర్గ వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మతల అప్పలనాయుడు, మండల వికలాంగుల అధ్యక్ష కార్యదర్శులు సంతోష్, లెక్కల గోవింద, సంఘం నాయకులు శ్రీ రామమూర్తి, శ్రీను పాల్గొన్నారు.

కోటవురట్ల : వెంకటాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ కాళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలువురికి వినికిడి యంత్రాలు అందజేశారు.టిడిపి వాణిజ్య విభాగపు అధ్యక్షుడు సుంకర బాబ్జి మాట్లాడుతూ, దివ్యాంగులకు ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందజేయాలని, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులకు గురైన బోర్లు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

మండలంలోని దిబ్బిడి గ్రామంలో మంచినీటి బోర్లు మరమ్మతులకు గురై నెలలు గడుస్తున్నా పాలకులు, అధికారులు పట్టించుకోలేదు. దీంతో గ్రామస్తులు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేసవి కాలంలోనే మంచినీటి బోర్లు మరమ్మతుల విషయంపై పంచాయతీ అధికారులను సంప్రదించినా ఏమాత్రం పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. దిగువ వీధిలోని పెద్దిరెడ్ల వారి వీధిలో మంచినీటి బోరు 7 నెలల క్రితం మరమ్మతులకు గురైంది. దీనికి రిపేరు చేయాలని ఆ వీధికి చెందిన పలువురు పంచాయతీ కార్యాలయానికి వెళ్లి విజ్ఞప్తి చేశారు. దీంతో బోరు హెడ్‌ను తొలగించిన పంచాయతీ సిబ్బంది నేటి వరకు మరమ్మతులు చేపట్టలేదు. దీంతో తాగునీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని రైతుల పశువుల కళ్లాల వద్ద ఏర్పాటు చేసిన మంచినీటి బోర్లు, లింగాల వారి కళ్లాల వద్ద, వంక చెరువు గట్టుమీద తదితర ప్రాంతాల్లో గల బోర్లు మరమ్మతులకు గురై నెలలు కావస్తున్నా పట్టించుకోకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోర్ల మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.



దిబ్బడిలో బోరు హెడ్ తొలగించి ఉన్న దృశ్యం

జన్నవరం హైస్కూల్ ఆయాను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి -చోడవరం : మండలంలోని జన్నవరం స్కూల్లో పని చేస్తున్న ఆయా ఆవుపాటి వరలక్ష్మిని అక్రమంగా తొలగించడం దారుణమని, వెంటనే ఆమెను విధుల్లోకి తీసుకోవాలని స్కూల్ వర్కర్స్ అండ్ స్వీపర్ యూనియన్ నాయకులు కోన లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఆరేళ్లగా పనిచేస్తున్న ఆమెను తొలగించి రాజకీయ పలుకుబడితో చైర్మన్, ప్రధానోపాధ్యాయుడు కలిసి ఆడుతున్న నాటకమని విమర్శించారు. వెంటనే విధిలో తీసుకోకపోతే న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

రూ.1.50 లక్షలతో రెండు చేతి బోర్లు

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మండల కేంద్రంలోని తంపర మూల రైతు సంఘం ప్రాంతంలో రైతుల కల్లాల వద్ద రూ.1.50 లక్షలతో రెండు చేతి బోర్లు ఏర్పాటు పనులను జడ్పిటిసి స్వామి సత్యనారాయణ, ఎంపీటీసీ సూరిశెట్టి రాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, ఎంపీటీసీ-3 బోడకుర్తి గణేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పిళ్లి అప్పారావు, వైసిపి నాయకులు ఆడారి గణపతి అచ్చం నాయుడు, ఆడారి కాశిబాబు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన



మాట్లాడుతున్న తహశీల్దారు ప్రకాశరావు

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని ఏడు మెట్ల మర్రిపాలెంలో ఉన్న గొన్న కళాశాలలో ఓటు హక్కుపై విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరవాడ తహశీల్దారు ప్రకాష్ రావు మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడం యువతలకు ఎంత అవసరమో వివరించారు. గొన్న కళాశాల సెక్రటరీ హేమచంద్రనాయుడు మాట్లాడుతూ యువత తమ ఓటు హక్కుని తప్పనిసరిగా ఉపయోగించుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పిఎస్ఎన్ మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

పలు సచివాలయాలు సందర్శన

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలో జిల్లా కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి శనివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. చీడిగుమ్మల గ్రామంలో నాడు నేడు పథకం ద్వారా అభివృద్ధి చేసిన హైస్కూల్ భవనాలను పరిశీలించారు. గ్రామంలో వివాదాస్పదంలో ఉన్న ఆర్‌బికే కేంద్ర నిర్మాణ స్థలాన్ని ఆయన పరిశీలించారు. నిర్మాణం నిలిచి పోవడానికి కారణాలపై జడ్పిటిసి సుర్ల గిరిబాబుతో చర్చించారు. అనంతరం చీడిగుమ్మల సచివాలయాన్ని ఆయన సందర్శించారు. సచివాలయం ద్వారా అందుతున్న సేవలను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఉన్న జగనన్న లేఅవుట్‌ను సందర్శించారు. ఇళ్ల నిర్మాణం చేస్తున్న లబ్ధిదారులతో మాట్లాడారు. నిర్మాణానికి అవసరమైన ఇసుక కొరత ఏర్పడిందని లబ్ధిదారులు చెప్పడంతో అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. అనంతరం గుండుపాల సచివాలయాన్ని సందర్శించారు. గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో జయరాం, ఇన్‌చార్జ్ తహశీల్దార్ ఆనంద్, ఈఒపిఆర్‌డి రఘు, స్థానిక సర్పంచ్ చిన్నారావు, ఎంపిటిసి లెక్కల అప్పలనాయుడు, పిఆర్ డిఎ ప్రసాదరావు, జెడ్పీటీసీ గిరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, వైసిపి మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ రవిపటాన్‌శెట్టి

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి-కొత్తకోట: రావికమతం మండలం చీమలపాడు శివారు తాటిపర్తి గిరిజన గ్రామ పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ మాస్టారు (53) శనివారం తెల్ల వారు జామున విశాఖలో గుండె పోటుతో మృతి చెందారు. గత మూడేళ్ళ కిందట తాటిపర్తి పాఠశాలకి ఉపాధ్యాయులుగా బదిలీ పై వచ్చారు. ఆయన గ్రామం లో పేద విద్యార్ధులకు అవసరమైన వస్తువులు ఉచితంగా అందజేయడమే కాకుండా గ్రామస్తుల కోరిక మేరకు సుమారు రూ. 8 లక్షలు తన సొంత నిధులతో రామాలయం నిర్మించారు. గ్రామంలో వృద్ధులకు, దుస్తుల పంపిణీ వంటి పలు సేవా కార్యక్రమాలు చేశారు. ఆయన మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పలువురు ఉపాధ్యాయులు మాస్టారు కుటుంబానికి సంతాపం తెలిపారు. మాస్టారుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.





వినతిపత్రం అందజేస్తున్న అప్పలరాజు, తదితరులు

ఎక్స్‌రే ప్లాంట్‌ను బాగు చేయరూ..

ప్రజాశక్తి-నక్కపల్లి: నక్కపల్లి 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో మరమ్మతుకు గురైన ఎక్స్‌రే ప్లాంట్ ను అందుబాటులోకి తీసుకు రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేసారు. శనివారం ఆసుపత్రిలో వైద్యులు ధరణి కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ, ఎక్స్‌రే ప్లాంట్ వారం రోజుల నుంచి మరమ్మత్తుకు గురి కావడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వెంటనే ఎక్స్‌రే ప్లాంట్ ను అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. గత 4 సంవత్సరాల నుంచి ఆసుపత్రిలో రోగులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం పెట్టలేదని, వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, మైలపల్లి బాపూజీ, చోడిపల్లి రాజు రాయుడు కనకారావు పాల్గొన్నారు.

మల్లుదొర విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వండి

ప్రజాశక్తి-గొలుగొండ: అల్లూరి సీతారామరాజు అనుచరుడు మల్లుదొర నిలువెత్తు విగ్రహం కృష్ణదేవిపేట అల్లూరి పార్కులో పెట్టేందుకు ఈ నెలాఖరులోపు అనుమతులు ఇవ్వాలని అల్లూరి యువజన సంఘం జాతీయ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే నర్సీపట్నంలో స్పందనలో అనుమతు కొరకు వినతిపత్రం అందజేయగా ఎంపి సత్యవతి చొరవతో చివర దశలో ఫైల్ ఉందన్నారు. పార్కులో మోటారు మరమ్మతు చేసి తాగునీరు సౌకర్యం కల్పించాలని కోరారు. పార్కులో గతంలో ప్రభుత్వం మరమ్మత్తులు నిధులు రూ.66 లక్షలు ప్రకటించగా అవి కార్యరూపం దాల్చలేదన్నారు.



మత్స్యకారుల వినూత్న నిరసన

ప్రజాశక్తి-నక్కపల్లి: హెటిరో కంపెనీ పైప్‌లైన్‌కు వ్యతిరేకంగా మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత మహాధర్నా శనివారం నాటికి 368వ రోజుకు చేరింది. శిబిరం వద్ద మత్స్యకారులు చెట్ల ఆకులను కట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హెటిరో పైప్ లైన్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. అవసరం అయితే ప్రాణాలైనా అర్పిస్తామని, పైపులైను వేయడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. కంపెనీ ఏర్పాటు చేసిన దగ్గర నుండి నేటివరకు పెద్ద ఎత్తున పర్యావరణ ఉల్లంఘన లకు పాల్పడిందని, వ్యర్థ రసాయన జలాలను శుద్ధి చేయకుండా సముద్రంలో వదలడంతో చేపలు చనిపోయి వేటసాగక ఉపాధి లేక వలసలు పోతున్నామని తెలిపారు. ఈ నష్టాన్ని ప్రభుత్వం హెటిరో యాజమాన్యం నుంచి వసూలు చేసి ప్రభావిత గ్రామాల ప్రజలకు నష్టపరిహారం, ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేశారు. కంపెనీ చుట్టూ ఉన్న గ్రామాలను దత్తత తీసుకుని విద్యా, వైద్యం, మంచి నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి వాసుపల్లి సూకరాజు, నాయకులు గోసల స్వామి, చేపల సోమేష్, మైలపల్లి జాన్, మైలపల్లి బాపూజీ, మైలపల్లి శివాజీ, కారే రాజు, కోడా కాశీ, కొత్వాల కాశీ, పిక్కి రాజు తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న మత్స్యకారులు



నిర్మాణంలో కాలువ

మురుగునీటి కాలువల నిర్మాణం

ప్రజాశక్తి-కోటవురట్ల: ఎన్నాళ్లో వేచిన ఉదయం అన్నట్లు గ్రామాల్లో మురుగునీటి వ్యవస్థతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులకు తీరనున్న కష్టాలు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అందించిన రూ.20 లక్షల నిధులతో రామచంద్రపాలెం, సన్యాసిరాజుపాలెం గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు స్థానిక సర్పంచ్ పరదేశమ్మ ఈ సందర్భంగా తెలిపారు. ఈ విషయంపై గ్రామీణ పారిశుధ్య నీటి సరఫరా ఇంజనీర్ కరుణను వివరణ కోరగా... మురుగునీటి వ్యవస్థ మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకున్నామని, రామచంద్రపాలెం గ్రామంలో పది లక్షలు, సన్యాసిరాజుపాలెం గ్రామంలో మూడు లక్షలతో కాలువల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మురుగునీటి వ్యవస్థ మెరుగు పడనుండటంతో ప్రధానంగా గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాల్లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



కార్యక్రమానికి హాజరైన నాయకులు

ప్రజాశక్తి- సబ్బవరం

మండలంలోని పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సబ్బవరం పంచాయతీ పరిధి గంగిరెడ్ల కాలనీలో సర్పంచ్ దెడ్డము ప్రసాదరావు ఆధ్వర్యంలో, అంతకాపల్లి పంచాయతీలో టీడీపీ మండల అధ్యక్షులు మిడతాడ మహాలక్ష్మి నాయుడు ఆధ్వర్యంలో, పైడివాడ అగ్రహారంలో మాజీ ఎంపీటీసీ అక్కిరెడ్డి రామలక్ష్మి దుర్గి నాయుడు ఆధ్వర్యంలో, గాలిభీమవరంలో వాకాడ కనకరాజు, పల్లి రామారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలన, అవినీతిపైనా, సమస్యలపైనా ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు చెప్పారు. ఏపి ప్రత్యేక హోదాను నీరుకార్చడం, చంద్రన్న పెళ్లికానుక నిలిపి వేత, ఇసుక అక్రమ అమ్మకాలు, భూకబ్జాలు తదితర అంశాలపై ప్రజలకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కోటాన అప్పారావు, ఎంపీటీసీ గొర్లి చైతన్య, గండి దేముడు, పల్లా తాతారావు, కోరాడ శ్రీను, రెడ్డి దేముడుబాబు, పోతల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

పరవాద : మండలంలోని వెన్నపాలెం గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం వల్ల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వెన్నల అప్పారావు, మాజీ ఎంపీటీసీ పైలా సన్యాసిరావు, టిడిపి నాయకులు గొప్ప మారునాయుడు, పైల వరలక్ష్మి, వాసిరెడ్డి ఈశ్వరరావు, పైల ప్రసాద్, బండారు వీరనాయుడు తదితరులు పాల్గొన్నారు

కెజిహెచ్‌కు వెళ్లి పింఛను అందజేత

ప్రజాశక్తి-రావికమతం: విశాఖ కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న పింఛనుదారునికి కవగుంట వాలంటీర్లు దాసరి శ్రీను శనివారం పింఛను సొమ్మును అందజేశారు. మండలంలోని కవగుంట గ్రామానికి చెందిన పింఛను దారుడు రేణం పెదవెంకు నాయుడు అనారోగ్యంతో విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. వాలంటీర్ హాస్పటల్‌కి వెళ్లి బయోమెట్రిక్ వేయించి ఆయనకు పింఛను అందజేశాడు. గ్రామ సర్పంచ్ దాసరి సూర్యకుమార్ వరహాలు వాలంటీర్‌ను అభినందించారు.



పింఛను ఇస్తున్న వాలంటీర్

తాగునీటి పరీక్షలపై శిక్షణ

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: మండలంలోని గురందొర పాలెం పంచాయతీలో నీటి పరీక్షలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జల జీవన్ మిషన్, ఏబిఎల్ సంస్థ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయికృష్ణ ఆధ్వర్యంలో నీటి పరీక్షలపై శిక్షణ ఇచ్చారు. ఐదుగురు మహిళా సభ్యులను ఎంపిక చేసి వారికి శిక్షణ ఇవ్వడం జరిగింది. సర్పంచ్ ఎస్.వెంకటరత్నం మాట్లాడుతూ, నీటి పరీక్ష ద్వారా నీటిలో ఉన్న ఖనిజాలను తెలుసుకోవడం జరుగుతుందని, దీంతో నీటి విలువలు తెలుస్తాయని తెలిపారు. జలజీవన్ మెషిన్ ద్వారా ఇంటింటికి కుళాయి కార్యక్రమంలో భాగంగా పంచాయతీలో మూడు చోట్ల నీటి పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఈ పరీక్షలతో నీటి ద్వారా వచ్చే అనర్థాలను గుర్తించవచ్చని తెలిపారు. సంస్థ టీం లీడర్ చంద్రిక మాట్లాడుతూ, గ్రామస్థాయిలో శిక్షణ పొందిన మహిళలు నీటి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

నేడు నవోదయ, సైనిక స్కూల్ మోడల్ పరీక్ష

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది చైతన్య పబ్లిక్ స్కూల్‌లో ఆదివారం నవోదయ, సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలకు మోడల్ టెస్టు నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ సిహెచ్ రాంబాబు తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నవోదయ, సైనిక స్కూల్ పోటీ పరీక్షలు ఎలా రాయాలో తెలియక చాలా మంది ఎంపిక కాలేకపోతున్నారని, అలాంటి విద్యార్థుల కోసం ఈ మోడల్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు సెల్ నెంబరు 97035 61355కు సంప్రదించాలన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ సత్యవతి

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

- ఎంపీ సత్యవతి

ప్రజాశక్తి-మాకవరపాలెం: తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని అనకాపల్లి ఎంపీ సత్యవతి ఆకాంక్షించారు. శనివారం అవంతి కాలేజీలో ఇండక్షన్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. విద్యా దానం అన్ని దానాల్లో గొప్పదని, అవంతి కళాశాలతో గ్రామీణా ప్రాంత యువతను మంచి విద్యావంతులుగా తీర్చి దిద్దుతున్నారన్నారు. ప్రభుత్వం ఎన్నో పథకాలు ద్వారా విద్యా అభివృద్ధికి కృషి చేస్తుందని, పేద విద్యార్థులు లబ్ది పొంది జీవితంలో స్థిర పడాలన్నారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రముఖ స్థలంలో ఉద్యోగం సంపాదించాలనే లక్ష్యంతో చదవాలన్నారు. ఆంగ్ల భాషలో మంచి ప్రావీణ్యం సంపాదించుకోవాలని తెలిపారు. స్వామి వివేకానంద ప్రవహించిన పల ఉవిషయాలను గుర్తుచేశారు. కలలు కని వాటిని విద్యార్థిలు నిజం చేసుకోవాలన్నారు. మన ఆలోచనలు విభిన్నంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆర్మీ సబేదర్ రాజేష్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రావు, కళాశాల పరిపాలన అధికారి దంగల్ దానిడేలు రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజా బ్యాంకు నుంచి నూతన శాఖలు

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ : ది మహారాజా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ నూతన శాఖలు ప్రారంభించేందుకు ఆర్‌బిఐ అనుమతి తెలిపింది. ఈ మేరకు బ్యాంకు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మహారాజా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు విశాఖపట్నంలో 23 సంవత్సరాలుగా సేవలందిస్తోందన్నారు. ద్వారకానగర్‌లో ప్రారంభమై గాజువాక, బుచ్చిరాజుపాలెం, మధురవాడ, ఎంవిపి.కాలనీల్లో శాఖలను విస్తరించిందన్నారు. ఇప్పటి వరకూ ఐదు శాఖలతో, 10 మంది బోర్డు ఆఫ్ డైరెక్టర్లుతో, ముగ్గురు సభ్యుల బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్, లీగల్ అడ్వైజర్లు, ఆడిట్ సలహాదారులు, 60 మంది సిబ్బందితో దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. నవంబర్ 30 నాటికి డిపాజిట్లు రూ.228 కోట్లు, అడ్వాన్సులు రూ.154 కోట్లుతో రూ.382 కోట్లు వ్యాపారం కలిగి ఉందని బ్యాంకు ఫౌండర్ చైర్మన్ ఎం.రామకృష్ణంరాజు తెలిపారు. అంతేకాకుండా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు ఖాతాలను మార్చి 31 వరకూ ఆడిట్ చేసిందని, నవంబర్ 29న రెండు శాఖలు ప్రారంభించుకునేందుకు అనుమతులు జారీ చేసిందని అన్నారు. వీటిని త్వరలో కాకినాడ భానుగుడి జంక్షన్ దగ్గర, విశాఖ నగరంలోని సుజాతనగర్ జంక్షన్‌లో ఎటిఎం సదుపాయంతో ప్రారంభిస్తామన్నారు. బుచ్చిరాజుపాలెం శాఖలో కూడా త్వరలో ఎటిఎంను ప్రారంభించటానికి పాలకవర్గం నిర్ణయం తీసుకుందన్నారు.

క్రీడలతో ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: క్రీడల్లో ప్రతిభను చాటడంతో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆర్డీవో జయరాం తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న క్రీడా సంబరాలను సందర్శించి క్రీడాకారులతో ముచ్చటించారు. బాక్సర్లు, తైక్వాండో, వూష, రెజ్లింగ్ క్రీడాకారులతో ముచ్చటించారు. నేషనల్ క్రీడా కారులను అభినందించారు. వసతి, బాక్సింగ్ రింగ్, క్రీడా పరికరాలపై అడిగి తెలుసుకున్నారు. జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్‌లో గెలుపొందిన ట్రైబల్ బాలికలను అభినందించారు. వుషలో బ్లాక్ బెల్ట్ తైక్వాండో బాలికల టీమ్ జిమ్నాస్టిక్స్‌లో ప్రదర్శన ఇచ్చారు. జిల్లాలో బాక్సింగ్ క్రీడలలో నర్సీటప్నం ప్రాముఖ్యత చెందిందని శాప్ కోచ్ అబ్బు తెలిపారు. ఈ కార్యక్రమంలో నింజాస్ అకాడమీ డైరెక్టర్లు వెలగా నారాయణరావు, వెలగా జగన్నాథ్‌రావు, బోళెం శివ, పే అండ్ ప్లే స్కిమ్ బాక్సింగ్ కోచ్ పావనిమౌనిక, రెజ్లింగ్ వుష్ సీనియర్ కోచ్ యర్రా శేఖర్ పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లను సత్వరం పూర్తిచేయాలి

లే అవుట్లను సందర్శించిన అధికారులు



లే అవుట్‌ను పరిశీలిస్తున్న అదికారులు

ప్రజాశక్తి-కొత్తకోట: జగనన్న ఇల్లు నిర్మాణం లో లబ్ధిదారులు అలసత్వం వహిస్తే లబ్ధిదారుల జాబితా పై పున: ఆలోచన చేయాల్సి వస్తోందని గృహ నిర్మాణ శాఖ స్పెషల్ ఆఫీసర్ టి.సుబ్బారాయుడు స్పష్టం చేశారు. రావికమతం మండలం కొత్తకోట గ్రామ సమీపంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీలో తహసీల్దార్ మహేశ్వర రావు, ఎంపిడిఓ వెంకన్నబాబు, హౌసింగ్ ఏఇ రామచంద్రరావు, పిఆర్ జెఇ సుమతి తదితర అధికారుల బృందం శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పేదలకు గృహ వసతి కల్పించాలన్న సంకల్పంతో స్థలం కొనుగోలు చేసి పంపిణి చేయడం జరిగిందన్నారు. ఏడాది కాలంగా ఇల్లు నిర్మాణాలకు చొరవ చూప లేదన్నారు. 240 లబ్ధిదారులలో కేవలం 100 మంది మాత్రమే నిర్మాణ పనులు చేపట్టారని, మిగిలిన వారు నిర్లక్ష్యం గా ఉన్నారని వీరి పై ప్రభుత్వం పున:ఆలోచన చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఇల్లు నిర్మాణానికి కావాల్సిన మౌళిక సదుపాయాలు విద్యుత్, తాగునీరు తక్షణమే కల్పిస్తామని చెప్పారు. ఇసుక, సిమెంట్, ఐరెన్, నగదు పేమెంట్ దశల వారీగా అందజేస్తామని తెలిపారు. త్వరలో మరో మారు పరిశీలన చేస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవ, వార్డు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల: మండల వ్యాప్తంగా జగనన్న లే అవుట్లలో కాలనీ లబ్ధిదారుల సమస్యలను పరిష్కరిం చేందుకు తహసిల్దార్ జానకమ్మ, ఎంపీడీవో చంద్రశేఖర్‌లు బోడపాలెం, పాములవాక గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బోడపాలెం గ్రామం పంచాయతీలో 132 మంది లబ్ధిదారులకు ఎంపిక చేయగా 85 మంది లబ్ధిదారులకు 2 కాలనీ లేఅవుట్లు స్థలం కేటాయించారు. 25 మంది లబ్ధిదారులు సొంత స్థలాల్లో నిర్మాణాలు చేపడుతున్నారు. అదేవిధంగా పాములవాక గ్రామంలో రెండు లేఅవుట్లలో 118 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా 68 మంది నిర్మాణాలు చేపడుతున్నారు. సొంత స్థలాలు కలిగిన వారు 29 మంది ఇళ్ళ మంజూరు కోసం అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. అదేవిధంగా ప్రధానంగా కాలనీల వద్ద రోడ్ల నిర్మాణం లేక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని. బిల్లులు సకాలంలో అందజేయాలని అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు కిల్లాడ శ్రీనివాసరావు, బోడపాలెం గ్రామ సర్పంచ్ ఎరుకు నాయుడు, గృహ నిర్మాణ శాఖ ఇంజనీరు జగదీశ్వరరావు, జెఈ కరుణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుంటాం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభాలుగా నిలిచిన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం కాకుండా కాపాడుకుంటామని సిఐటియు మద్దిలపాలెం జోన్ కార్యదర్శి పెంటకోట వెంకటరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు శనివారానికి 611వ రోజుకు చేరాయి. దీక్షలో సంఘం మద్దిలపాలెం జోన్ నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయాలని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిర్ణయించడం దుర్మార్గమన్నారు. దీక్షల్లో సంఘం జోన్ అధ్యక్షులు ఎఆర్.నాయుడు, యుజిడి సంఘం నాయకులు ఇ.ఆదినారాయణ, ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వి.తులసీరాం, చలపతి,అప్పారావు, ఆర్.శ్రీనివాస్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న సిఐటియు నాయకులు



వార్షికోత్సవ వేడుకల్లో వెంకటేష్, తదితరులు

ఘనంగా ఎస్‌వి లోన్స్ హబ్ వార్షికోత్సవం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎంతో మంది వినియోగదారులకు అతి తక్కువ వడ్డీ రేటుతో వాహన యోగాన్ని కల్పించామని ఎస్‌వి లోన్స్ హబ్ ఎమ్‌డి ఎమ్.వెంకటేష్ తెలిపారు. సంస్థ నాలుగో వార్షికోత్సవం సందర్భంగా విశాఖపట్నంలోని రాజేంద్రనగర్ సంస్థ కార్యాలయంలో శనివారం కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, సిబ్బంది సమక్షంలో వేడుకలు నిర్వహించారు. తల్లిదండ్రులు లక్ష్మి, సత్యం నాయుడులతో కలిసి కేక్ కట్ చేసి సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా పనిచేయడం వల్ల దాదాపు నాలుగు కోట్ల రూపాయల మేర వ్యాపారం చేయగలిగామన్నారు. కారు విలువ ఆధారంగా రెండు వందల శాతం రుణం మంజూరు చేయిస్తామన్నారు. అతి తక్కువ వడ్డీ, నామమాత్రపు ప్రాసెసింగ్ ఫీజు, త్వరితగతిన రుణం మంజూరు తమ ప్రత్యేకతలన్నారు. ఆక్సిస్ బ్యాంకు, ఎస్ బ్యాంకు, టాటా ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్, హీరో ఫైన్ కార్ప్, పూణే వాలా, చోళ వంటి ప్రముఖ సంస్థలతో కలిసి వినియోగదారులకు మెరుగైన సేవలంసాదిస్తామని తెలిపారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా తమ సేవలు విస్తరించే యోచనలో ఉన్నట్లు తెలిపారు.


పథకాలతో ఆర్థికంగా అభివృద్ధి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: పార్టీలు చూడకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలను కల్పిస్తూ పథకాలతో ఆర్థికంగా సిఎం జగన్ చేయూత అందిస్తున్నారని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. శనివారం నర్సీపట్నం మండలం మొండికండి, కసిరెడ్డిపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మ్మెల్యే వీల్బైర్లోనే గ్రామంలో పర్యటిస్తూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. పథకాలు అమలు పారదర్శకంగా జరుగుతుందని, అర్హులందరికీ లబ్ధి చేకూరుతోందని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు సీఎం జగన్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుర్ల రాజేశ్వరి, సర్పంచుల సంఘం అధ్యక్షులు కన్నయ్యనాయుడు, ఎంపిడిఓ జయమాధవి, సిడిపిఓ మేరీ సువార్త, హౌసింగ్ ఏఈ నాయుడు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిసి గర్జనను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి -యస్.రాయవరం: ఈ నెల 7 వ తేదీన జరిగే బిసి గర్జనను జయప్రదం చేయాలని, నియోజకవర్గం నుండి బిసి సోదరులు తరలి వెళ్ళనున్నట్లు పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు తెలిపారు. శనివారం మండలంలోని వమ్మవరం గ్రామంలో గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ, పాయకరావుపేట నియోజకవర్గం నుండి 500 మందితో విజయవాడలో ఈ నెల 7వ తేదీన నిర్వహిస్తున్న జయహో బి.సి.మహాగర్జనకు వెళ్లనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

యస్.రాయవరం: నవరత్నాలతో రాష్ట్రంలో నవశకం ప్రారంభమైందని ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. వమ్మవరం గ్రామంలో గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. నవరత్నాల కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేపట్టారు.



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాబూరావు